Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 150

పేజీలు - 8 వెల- రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

మంగళవారం 05, డిసెంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## తమిళనాట తుఫాన్ బీభత్సం



3లో..

# మంత్రివర్గంలోకి సీతక్క, సురేఖ

### ఇద్దరికే ఛాన్సం అంటున్న కాంగ్రెస్ నేతలు



**వరంగల్,డిసెబర్4 :** ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి మంత్రి పదవులు ఆశిస్తున్న వారిలో ఇద్దరు మహిళలు ముందు వరసలో ఉన్నారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఇద్దరికీ మంత్రి వర్గంలో చోటు దక్కే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఎస్టీ మహిళ, అలాగే రేవంత్‌కు సన్నిహితురాలిగా సీతక్కకు మంత్రి పదవి కలిసి వచ్చే అవకాశం ఉంది. బీసీ మహిళగా, మాజీ మంత్రిగా కొండా సురేఖకు అవకాశం దక్కనుందని తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలో రేవూరి ప్రకాశ్ రెడ్డి మినహా సీనియర్లు లేకపోవడం కూడా సురేఖ, సీతక్కకు కలిసివచ్చే అంశాలు. దీంతో పక్కాగా వీరిద్దరి మంత్రి పదవి దక్కడం ఖాయంగా కనిపిస్తోంది. ఇకపోతే గెలిచిన వారంతా కొత్తవారే కావడంతో వీరికి అవకాశం ఉందని ఇక్కడి కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి.

# ఢిల్లీకి మారిన కాంగ్రెస్ సీన్

- అదిష్టానం పిలుపుతో ఢిల్లీకి డికె
- నేడు కర్గేతో చర్చించనున్న శివకుమార్
- అక్కడే సిఎం అభ్యర్థి ప్రకటన



**హైదరాబాద్,డిసెంబర్4 :** కాంగ్రెస్ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపిక వ్యవహారం ఢిల్లీ చేరుకుంది. సోమవారం సాయంత్రమే సిఎం ప్రమాణం ఉంటుందని ముందుగా ప్రకటించినా.. అబ్యర్థి ఎంపికను కాంగ్రెస్ మంగళవారం నాటికి వాయిదా వేసింది. ఈ మేరకు పరిశీలకులు డికె శివకుమార్ తదితరులను ఢిల్లీ రావాలని కాంగ్రెస్ అధిష్టానం ఆదేశించింది. నిజానికి కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలు ఎక్కువగా ఉంటాయి. ఇటీవల కర్ణాటక ఎన్నికల్లో సీఎం పీఠం కోసం యడ్యూరప్ప, డీకే శివకుమార్ మధ్య గ్రూప్ రాజకీయాలు నడిచాయి. ఎన్నికల ఫలితాలు వచ్చిన వారం తర్వాత అక్కడ సీఎం అభ్యర్థి ప్రకటన జరిగింది. ఇప్పుడు ఇదే సీన్ తెలంగాణలోనూ రిపీట్ అవుతోంది. అందరూ రేవంత్‌రెడ్డి సీఎం అని ఫిక్స్ అయిన వేళ.. కాంగ్రెస్‌లో గ్రూప్ రాజకీయాలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఎల్లా హోటల్‌లో జరుగుతున్న సీఎల్పీ సమావేశంలో రేవంత్, భట్టి విక్రమార్క మధ్య గ్రూప్ వార్ నడుస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు మరింత జాప్యం కానుంది. సీఎం ఎవరో అధిష్టానం తేల్చేయాల్సి ఉండటంతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. మరోవైపు ఏఐసీసీ పెద్దలు పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో బిజీగా ఉన్నట్లు సమాచారం అందుతోంది. రాత్రికి ఢిల్లీకి ఏఐసీసీ పరిశీలకులు వెళ్లనున్నారు. బేగంపేట అయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి శివకుమార్ వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఆయన కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున ఖర్గేతో సమావేశమైన తర్వాత సీఎం పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. తాజా పరిణామాల కారణంగా ఈనెల 6న తెలంగాణ నూతన సీఎం ప్రమాణ స్వీకారం జరగనుందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ కొత్త ముఖ్యమంత్రి ఎవరనేదానిపై ఇంకా ఉత్కంఠ కొనసా గుతున్నది. సోమవారమే కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో రాజ్‌భవన్‌లో సైతం మిగతా 3లో..

# పదేళ్లలో ఎన్నో అద్భుతాలు చేసి చూపాం

- అయినా మరో పార్టీకి ప్రజలు పట్టం కట్టారు
- ప్రతిపక్ష బాధ్యతను సమర్థంగా నిర్వహిద్దాం
- లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో కెటిఆర్



**హైదరాబాద్,డిసెంబర్4 :** 10 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అనేక అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అందుకే ప్రజలు ఇంకో పార్టీకి అవకాశం ఇచ్చినా, మన పార్టీకి గౌరవప్రదమైన స్థానాలను కట్టబెట్టారన్నారు. ప్రజలు మనకు అందించిన ప్రతిపక్ష పార్టీ బాధ్యతను విజయవంతంగా నిర్వహిద్దామని సూచించారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణ భవన్‌లో పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, కీలక నేతలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూడా హాజరయ్యారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో చర్చించారు. ఓటమి పాలైన నియోజక వర్గాల్లోని పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా వారితో కేటీఆర్ వారితో మాట్లాడారు. ఎన్నికల తర్వాత ప్రజల నుంచి మన పార్టీ నాయకత్వం పైన ఒక సానుకూల స్పందన వస్తున్నదని, మన పార్టీ అధికారం కోల్పోతుందని అనుకోలేదని చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాల నుంచి వందలాది మెసేజ్లు వస్తున్న విషయాన్ని కేటీఆర్ తో పాటు, పార్టీ నాయకులు చర్చించారు. త్వరలోనే పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులతో విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు పోదాం అన్నారు. ప్రభుత్వంలో అధికారంలో ఉన్నప్పుడు సచివాలయం, ప్రగతి భవన్ కేంద్రంగా విధులు నిర్వహించిన మనమంతా, ఇకపైన పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ కేంద్రంగా ప్రజలకు అందుబాటులో ఉందామన్నారు. ఈ సందర్భంగా పార్టీ తరఫున గెలిచిన ఎమ్మెల్యేలకు కేటీఆర్ అభినందనలు తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. వరుసగా మూడోసారి కూడా గెలిచి హ్యాట్రిక్ విజయం సాధిస్తామనుకున్న బీఆర్ఎస్ పార్టీకి పరాజయం తప్పలేదు. మొత్తం 119 స్థానాలకుగాను 39 స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచింది. దీంతో అధికారం దూరం అయింది. కాంగ్రెస్ పార్టీకి 65 సీట్లు వచ్చాయి. దీంతో నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోంది.

## కొత్త శాసనసభ ఏర్పాటు చేస్తూ

# గెజిట్ జారీ

- గవర్నర్ ఆదేశాలతో నోటిఫికేషన్ విడుదల
- ఎంపికైన ఎమ్మెల్యేల జాబితా అందచేసిన వికాస్ రాజు
- అసెంబ్లీలో ఏర్పాట్లు చేస్తున్న అధికారులు



**హైదరాబాద్,డిసెంబర్4 :** తెలంగాణలో కొత్త శాసనసభ ఏర్పాటుకు గెజిట్ నోటిఫికేషన్ జారీ అయ్యింది. గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌కు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్ నేతృత్వంలోని బృందం గెజిట్‌ను గవర్నర్‌కు అందజేసింది. ఈ సందర్భంగా ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యేల జాబితాను సైతం గవర్నర్‌కు సీఈవో అందించారు. దీంతో తెలంగాణ రాష్ట్ర మూడో శాసనసభ ఏర్పడినటయ్యింది. మంత్రివర్గ సిఫారసు మేరకు రెండో శాసనసభను గవర్నర్ రద్దు చేశారు. ఈ క్రమంలో తెలంగాణ ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ముగియడంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు తెలంగాణ మూడో శాసనసభ ఏర్పాటు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ గెజిట్‌ను చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వికాస్ రాజ్, ఈసీ ముఖ్య కార్యదర్శి గవర్నర్ తమిళిసైకు అందజేశారు. అంతేకాకుండా ఎన్నికలపై నివేదిక కూడా అందించారు. గెలుపొందిన ఎమ్మెల్యేల జాబితాను సీఈవో వికాస్ రాజ్ గవర్నర్‌కు సమర్పించారు. మరోవైపు ప్రస్తుత శాసనసభను రద్దు చేస్తూ గవర్నర్ తమిళిసై సర్క్యులర్ జారీ చేశారు. ప్రస్తుత శాసనసభను రద్దు చేస్తూ అసెంబ్లీ రద్దు ప్రతులను గవర్నర్‌కు అసెంబ్లీ సెక్రటరీ నరసింహాచారి అందజేశారు. ఢిల్లీ నుంచి పేర్లు వచ్చిన తరవాత సీఎంతో పాటు కొందరు మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అటు కొత్త మంత్రుల కోసం అధికారులు వాహనాలను సిద్ధం చేశారు. ఈ మేరకు దిల్‌కుష అతిథి గృహానికి వాహనాలను తీసుకొచ్చారు. కొత్త ప్రభుత్వానికి తగిన విధంగా మిగతా 3లో..

# తెలంగాణలో బిజెపి గ్రాఫ్ పెరిగింది

### ఓటింగ్ శాతం 19శాతానికి పెంచుకున్నాం

### వచ్చే ఐదేళ్లకు కార్యాచరణ చేపడతాం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,డిసెంబర్4 :నరేంద్ర మోడీ నాయకత్వంలో విజయం సాధిస్తామనే విషయంలో దేశంలో ఎవరికీ ఎటువంటి అనుమానం లేదని, ఆ విషయం కాంగ్రెస్ పార్టీకి కూడా తెలుసని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాల్లో విజయం సాధించిన బీజేపీ..2024లో రాబోతున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాని మోడీ నాయకత్వంలో బీజేపీ హ్యాట్రిక్ కొట్టబోతుందని అన్నారు. డిసెంబర్ 4వ తేదీ సోమవారం కిషన్ రెడ్డి.. నాంపల్లిలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలోనూ 2018లో ఒక సీటు సాధించి, 6.9 ఓట్ల శాతంతో ఉన్నటువంటి బీజేపీ.. ఐదు నెలల్లో నాలుగు పార్లమెంటు స్థానాలకు 19 శాతం ఓటింగ్ శాతం పెంచుకుని నాలుగు ఎంపీ సీట్లను గెలుచుకున్న విషయం మీ అందరికీ తెలుసన్నారు. అదే పట్టుదలతో అన్ని పార్లమెంటు స్థానాల్లో గెలుపే లక్ష్యంగా మిగతా 3లో..

# పనిచేయని అభివృద్ధి మంత్రం.

## కనిపించని భారాస యుద్ధతంత్రం

### ధర్మపురి నియోజకవర్గంలో ఓటర్ల విలక్షణ నిర్ణయం

(రామ కిష్టయ్య సంగన భట్ల)



పలువిధ ప్రత్యేకతలను కలిగి, ఇరువురు మాజీ అమాత్యులు – జువ్వాడి రత్నాకర్ రావు, తాడిపర్తి జీవన్ రెడ్డి, ఇరువురు మాజీ శాసనసభ్యులు సానా మారుతి, గుజ్జుల రామ కృష్ణారెడ్డిల స్వగ్రామాలు కలిగి, ధర్మారం, వెల్గటూరు, పెగడపెల్లి, గొల్లపెల్లి, ధర్మపురి, ఎండపెల్లి, బుగ్గారం సంపూర్ణ మండలాలతో పుణ్యక్షేత్రం ధర్మపురి పేరున ఎస్సీ రిజర్వుడు శాసనసభా నియోజక వర్గంలో నిర్వహించిన నాలుగవ సార్వత్రిక ఎన్నికలలో భారతీయ రాష్ట్ర సమితి అభివృద్ధి మంత్రం పనిచేయలేదు. యుద్ధతంత్రం కనిపించనే లేదు. తలపండిన విశ్లేషకులకూ అంతుచిక్కదని రుజువు చేసే ఇక్కడి ఓటరు తీరు మరోమారు రుజువైంది. ప్రధాన పార్టీలకు చెందిన ధర్మపురి సిట్టింగ్ శాసనసభ్యుడు కొప్పుల ఈశ్వర్ (తెరాస), అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), సోగాల కుమార్ బిజెపి)లతో పాటు మొత్తం 15మంది ప్రస్తుత ఎన్నికలలో పోటీ చేసినా, ప్రధానంగా తెరాస, కాంగ్రెస్ ప్రత్యర్థులైన పాతకాపుల మధ్యే తీవ్ర పోటీ జరిగింది. ధర్మపురి నియోజకవవర్గ లో నాలుగవ సాధారణ ఎన్నికలు రావడం,అధికార, ప్రతిపక్ష పక్ష కాంగ్రెస్ ప్రధాన అభ్యర్థులిరువురూ ఓటర్లకు పాతవారే అయి, ఏడు మండలా లలో ఏ గ్రామానికి వెళ్ళినా, ఇరువురికి సమాదరణ లభించగా, ప్రజల ఆదరణ తమకే ఉందని, తమపై విశ్వాసం ఉంచుతున్నారని భావించి, భ్రమించినకొప్పుల, లక్ష్మణు విజయంపై పూర్ణ విశ్వాసంతో ముందుకు సాగారు. ఈఎన్నికలలో ప్రజలు అనూహ్య తీర్పుని చ్చారు. ప్రధానంగా కేసిఆర్ ప్రభుత్వ, అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఈశ్వర్ వైయక్తిక సేవలు, కోదండరాం పార్టీ మద్దతు, స్థానిక అపరిష్కృత సమస్యలు, సానుభూతి, స్థానికంగా ఆయా గ్రామాలలో అధికార పార్టీ నాయకత్వాలపై, స్వ విపక్ష నేతల వ్యతిరేకత, ప్రధానాంశాలుగా పని చేశాయి. ఇరువురు ప్రధాన పార్టీల అభ్యర్థులు, ప్రజలకు అందుబాటులో ఉంటున్న అంశాన్ని, అన్ని సమస్యలపై తమకు అవగాహన కలదంటూ నియోజక వర్గంలో తమ కున్న పార్టీ కేడర్, పరిచయాల తోడుగా ప్రచారంలో ముందుకు సాగారు. ప్రస్తుత ఎన్నికలలో పోటీ రసవత్తరంగా సాగింది. ఓటింగ్ కు ముందూ, అనంతరం ఎవరు గెలుస్తార నేది లెక్కింపు ఫలితం ప్రకటిత మయ్యే వరకూ ఉత్కంఠ భరితమైంది. టిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే , రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్, కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎస్సీ కార్పొరేషన్, కరీంనగర్ జెడ్పీ ఛైర్మన్, ప్రస్తుత జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు ప్రధాన పార్టీల ప్రత్యర్థులుగా తమ అమ్ముల పొద లోని సకల అస్త్ర, శస్త్రాలను సంధించుకుని నువ్వా, నేనా? అన్న రీతిలో తమ సర్వశక్తులనూ సమీకరించుకుని, కదన రంగంలో అమీతుమీకి సిద్ధపడ్డారు.అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ఇక్కడి ఓటర్లు వ్యవహరించారు. 1,81,789 ఓట్లు పోల్ కాగా, 99ఓట్లు తిరస్కరణ, 2392 ఓట్లు నోటాకు, 1338ఓట్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా పోల్ కాగా...విజేత కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ కుమార్ కు 91,393 ఓట్లు రావడం, బి ఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న ఈశ్వరు 69,354 పొందడం, ఆలాగే పోస్టల్ బ్యాలెట్ ద్వారా విజేత లక్ష్మణ్ కుమార్ కు 702, పరాజితులైన ఈశ్వర్ కు 355 ఓట్లు రాగా..22386 ఓట్ల భారీ తేడాతో లక్ష్మణ్ కుమార్ విజేతగా నిలవడం జరిగింది.కాంగ్రెస్,తెరాసల అభ్యర్థులకు వచ్చిన ఓట్లను బట్టి ఇక్కడి ఓటర్లకు కొప్పుల ఈశ్వర్ అభివృద్ధి మంత్రం,యుద్ధతంత్రంపనిచేయ లేదనేది సుస్పష్టం,నిర్వివాదంశం.

## ప్రజానాడి




# ట్రాన్స్‌కో,జెన్‌కో సిఎండి పదవికి ప్రభాకర్ రావు రాజీనామా

### కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ముందే తప్పుకున్న దేవులపల్లి



**హైదరాబాద్,డిసెబర్4 :** తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్ కో ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) దేవులపల్లి ప్రభాకర్ రావు తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాల వల్ల తాను రాజీనామా చేస్తున్నట్లుగా ప్రభాకర్ రావు వెల్లడించారు.కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభాకర్ రావు.. 25 అక్టోబర్ 2014 నుంచి టీఎస్ ట్రాన్‌కో, జెన్ కోకు సీఎండీ హోదాలో కొనసాగుతున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడుతునన తరుణంలో నియామక పదవులకు రాజీనామా చేయడం ఆనవాయితీ. ఈ క్రమంలో ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ పదవికి దేవులపల్లి ప్రభాకర్ రావు తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రంలో 24 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ అందించడంలో ప్రధాన పాత్ర పోషించిన ప్రభాకర్ రావు.. తొమ్మిదిన్నరేండ్ల పాటు ఆ పదవిలో కొనసాగారు. 22 ఏండ్ల వయస్సులోనే విద్యుత్ శాఖలో చేరిన ఆయన 2014, జూన్ 5న జెన్‌కో సీఎండీగా బాధ్యతలు చేపట్టారు. అదే ఏడాది అక్టోబర్ 25న ట్రాన్స్‌కో ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. తొలుత ఆయన్ను రెండేండ్ల మిగతా 3లో..

## ఆప్ ఎంపి రాఘవ్ ఛద్దాపై సస్పెన్షన్ ఎత్తివేత

**న్యూఢిల్లీ,డిసెంబర్4 :** ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దాపై సస్పెన్షన్ వేటును రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ సోమవారంనాడు రద్దు చేశారు. ఆయనపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఒక తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టారు. సభా కార్యక్రమాలకు హాజరుకాకుండా విధించిన సస్పెన్షన్ కారణంగా ఇంతవరకూ ఆయనకు పడిన శిక్ష సరిపోతుందని, ఇవాల్టి నుంచి ఆయన సస్పెన్షన్ రద్దు చేసే విషయాన్ని సభ పరిశీలించాలని ఆ తీర్మానంలో ఆయన పేర్కొన్నారు. పార్లమెంటు సస్పెన్షన్‌ను రద్దు చేయాలని రాజ్యసభ చైర్మన్ తీసుకున్న నిర్ణయంపై రాఘవ్ చద్దా సంతోషం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టుకు, రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 115 రోజుల సస్పెన్షన్ కాలంలో తనను ఆదరించి, ఆశీస్సులు ఇచ్చిన ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు చెప్పారు. తాను సాగిస్తున్న పోరాటానికి అందరూ ధైర్యం ఇచ్చారని అన్నారు. గత ఆగస్టు 11న రాఘవ్ చద్దా పార్లమెంటు నుంచి సస్పెండయ్యారు. దేశ రాజధాని ఢిల్లీ (సవరణ)-2023పై ప్రతిపాదిత సెలక్ట్ కమిటీకి అనుమతి తీసుకోకుండానే కొందరు సభ్యుల పేర్లను చేర్చినందుకు ఆయనపై సస్పెన్షన్ వేటు పడింది. రాజ్యసభ నేత పీయూష్ గోయెల్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. దీనిపై సభా హక్కుల కమిటీ విచారణ జరిపి, నివేదిక ఇచ్చేంత వరకూ సస్పెన్షన్ కొనసాగుతుందని ఆయన ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని రాఘవ్ చద్దా సుప్రీంకోర్టులో సవాలు చేశారు. బేషరతు క్షమాపణకు ఆయన అంగీకరించడంతో ఆయన క్షమాపణను సానుకూలంగా పరిశీలించాలని రాజ్యసభ చైర్మన్‌కు అత్యున్నత న్యాయస్థానం సూచించింది.

## ఈ ఎన్నికలతో ప్రజల్లో స్థానం సంపాదించా

### ఇదే స్ఫూర్తితో పార్లమెంట్‌కు పోటీచేస్తా

### స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క వెల్లడి



**కొల్లాపూర్,డిసెంబర్4 :** ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఓడిపోలేదని, ప్రజల మనసులు గెలిచానని కొల్లాపూర్ అసెంబ్లీ స్థానం నుంచి స్వతంత్య అభ్యర్థిగా పోటీచేసి ఓడిన శిరీష (బర్రెలక్క) చెప్పారు. స్వతంత్య అభ్యర్థిగా 6 వేల ఓట్లు సాధించడమంటే ప్రజల మనసుల్లో తాను ఉన్నట్లేనని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రచారం చేసుకోవడానికి తనకు కేవలం ఏడు రోజులే సమయం దొరికిందని, ఈ ఏడు రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు వెళ్లలేకపోయానని తెలిపారు. అదేవిధంగా తనపై తప్పుడు ప్రచారం జరగడం, తన వయస్సు చిన్నది కావడంతో సరిగా పనిచేయలేనేమోనని ప్రజలు భావించడం, పోలింగ్‌కు ఏడు రోజుల ముందే నామినేషన్ వేసినందున తనను నమ్మేందుకు ప్రజలకు తగినంత సమయం దొరకక పోవడం తన ఓటమికి కారణాలని చెప్పారు. ఎన్నికల ఓడినా నిరుద్యోగల పక్షాన తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తానని తెలిపారు. కాగా, నిరుద్యోగుల సమస్యలపై పోరాటం కోసం అంటూ శిరీష (బర్రెలక్క) ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కొల్లాపూర్ అసెంబ్లీ స్థానం నుంచి ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేశారు. ఆదివారం వెల్లడైన ఫలితాల్లో ఆమె 5,754 ఓట్లతో నాలుగో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు 93,609 ఓట్లతో విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డికి 63,678, బీజేపీ అభ్యర్థి అల్లేని సుధాకర్ రావుకు 20,389 ఓట్లు వచ్చాయి.

## పాడి కౌశిక్ రెడ్డికి పోలీసుల షాక్

### ఎన్నికల విధులకు ఆటంకంపై కేసు నమోదు



**హుజూరాబాద్,డిసెంబర్4 :** అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించానని సంతో షించేలోపే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పోలీసులు షాకిచ్చారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై కేసు నమోదైంది. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగుతుండగా పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని ఓ హెడ్ కానిస్టేబుల్ ఫిర్యాదు చేశాడు. ఆయన ఫిర్యాదుతో కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించినందుకు వవిధ సెక్షన్ల కింద బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆదివారం ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా కౌశిక్ రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగి ఎన్నికల విధులకు ఆటంకం కలిగించారని సమాచారం. హు÷ఎజురాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం కావడం తెలిసిందే. తనను గెలిపిస్తే విజయయాత్ర ఉంటుందని, లేదంటే తన శవయాత్ర ఉండడం ఖాయమని బహిరంగ సభలో కౌశిక్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆఖరి రోజున కమలాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. 'ఇగో ఇక మీ దయ అంటున్న.. మీ దండం.. మీ గడవలు పట్టుకుంటున్న.. మీ కడుపులో తలకాయ వెడ్తున్న..' అంటూ కౌశిక్ రెడ్డి ఓటర్లను వేడుకున్నారు. గెలిపించికపోతే తన శవయాత్ర అని వ్యాఖ్యలు చేసినందుకు గానూ ఐపీసీ 171సీ, ఎఫ్, 188, 506, 123 ఆర్పీ యాక్ట్ కింద పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ సంజీవ్ ఇటీవల తెలిపారు. ఓటర్లను భయపెట్టేలా, బెదరగొట్టేలా వ్యాఖ్యలు ఎవరూ చేయకూడదని పోలీసులు తెలిపారు. ప్రతి ఒక్కరు నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో కౌశిక్ రెడ్డి ఓటర్లను ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేయడంపై ఈసీ కూడా సీరియస్ అయ్యింది. ఈ కామెంట్స్‌పై వివరణ ఇవ్వాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. స్థానిక ఆర్వోకు కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తక్షణమే వివరణ ఇవ్వాలని ఈసీ ఆదేశించింది.

## వినోద్ కుమార్ రాజీనామా

**హైదరాబాద్,డిసెంబర్4 :** రాష్ట్రంలోని పలు కార్పొరేషన్ల చైర్మన్లు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి పంపారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలకు అనుగుణంగా రానున్న రోజుల్లో పనిచేస్తామని ప్రకటించారు. ఈ మేరకు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ తన రాజీనామాను సమర్పించారు. ఆయనతో పాటు పలు కార్పోరేషన్ చైర్మన్లు కూడా తమ రాజీనామాలను సమర్పించారు.

## అసెంబ్లీ ఎన్నికలపై పోస్ట్ మార్టమ్

### సోనియా నివాసంలో కాంగ్రెస్ భేటీ

**న్యూఢిల్లీ,డిసెంబర్4 :** నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తరుణంలో పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ కీలక సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంటరీ కమిటీ సమావేశాన్ని సోమవారం సాయంత్రం 10 జన్‌పథ్ నివాసంలో ఏర్పాటు చేశారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో బీజేపీ విజయాలను కాంగ్రెస్ అడ్డుకోలేకపోయిన నేపథ్యంలో ఈ కీలక సమావేశం ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉత్తరాదిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం బీహార్‌లో జనతాదళ్ యునైటెడ్, రాష్ట్రీయ జనతాదళ్‌తో కలిసి అధికారంలో ఉండగా, హిమాచల్ ప్రదేశ్‌లోనూ ఆ పార్టీ అధికారంలో ఉంది. నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గెలుపొందడం ఆ పార్టీకి ఒకింత ఊరటగా ఉంది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ సాధించిన విజయం ఇది. నాలుగు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలను హుందాగా స్వీకరిస్తున్నట్టు ఎన్నికల ఫలితాల అనంతరం రాహుల్ ఓ ట్వీట్‌లో పేర్కొన్నారు. 'మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో ప్రజల తీర్పును హుందాగా స్వీకరిస్తున్నాం. సిద్ధాంతపరమైన పోరాటం కొనసాగిస్తాం. తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపు కొంటున్నాను. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుంటాం. కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను' అని ఆ ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సైతం ఒక ప్రకటనలో తెలంగాణ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. హిందీ భాష మాట్లాడే మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓటమి నిరుత్సాహం కలిగించిందన్నారు.

# తమిళనాట తుఫాన్ బీభత్సం

- భారీ వర్షాలతో చెన్నై అతలాకుతలం
- నీటమునిగిన ఎయిర్ పోర్టు
- విమానరాకపోకలు రద్దు
- గోడకూలిన ఘటనలో ఇద్దరు మృతి
- పాఠశాలలకు సెలవుల ప్రకటన
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న ప్రభుత్వం



**చెన్నై,డిసెంబర్4 :** తుఫాన్ ప్రభావంతో చెన్నైలో వర్షాలు దంచి కొడుతున్నాయి. నగరమంతా వరదలు ముంచెత్తుతున్నాయి. మిగ్జాం తుఫాన్ కారణంగా తమిళనాడు తీర ప్రాంతాల్లో గట్టి ప్రభావం కనిపిస్తోంది. ఇళ్లలోకి పెద్ద ఎత్తున వరద నీళ్లు చేరుకున్నాయి. కొన్ని చోట్ల తుఫాన్ ధాటికి చెట్లు కూలిపోయి నీళ్లలో కొట్టుకుపోతున్నాయి. మరి కొన్ని చోట్ల కార్‌లు కొట్టుకుపోయాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ వర్షాల కారణంగా రైళ్ల షెడ్యూల్ పూర్తిగా మారిపోయింది. కొన్నింటిని పూర్తిగా రద్దు చేశారు. రోడ్లపై నీళ్లు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి. అపార్ట్‌మెంట్‌లోలని సెల్లార్‌లలో వరద నీళ్లలో వాహనాలు కొట్టుకుపోతున్నాయి. చాలా చోట్ల ఈదురు గాలులు వీస్తున్నాయి. భవనాలు కుప్ప కూలిపోతున్నాయి. చెన్నై విమానాశ్రయం నీట మునిగింది. దీంతో విమానాల రాకపోకలను నిలిపివేశారు. అలాగే పలు విమానాయాన సంస్థలు రద్దుచేశాయి. పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. కనాథుర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న గోడ కూలి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. తమిళనాడులో చాలా చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. ఉరుములు మెరుపులతో కూడిన వర్షపాతం నమోదవుతుందని వెల్లడించింది. తిరవళ్లూరు, చెన్నై, చెంగల్‌పట్టు, కాంచీపురం జిల్లాల్లో వచ్చే మూడు గంటల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. రణిపె÷-టటై, వేలూరు, తిరపత్తూరు, ధర్మపురి, నమక్కల్, తిరువరూర్, నాగపట్టిణం, తమిళనాడు, పుదుచ్చేరిలోనూ ఇదే పరిస్థితి ఉంటుందని స్పష్టం చేసింది. తమిళనాడు, పుదుచ్చేరితో పాటు ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాల్లోనూ ఈ ప్రభావం కనిపిస్తోంది. నెల్లూరు, మచిలీపట్నంలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఎఓఆ వెల్లడించింది. చెన్నైలో మీనంబక్కంలో 196 ఓఓ వర్షపాతం నమోదైంది. నుంగబక్కంలో 154.3 ఓఓ వర్షపాతం రికార్డ్ అయింది. ఈ వానల కారణంగా చెన్నైలోని స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ ఆఫీస్‌లు మూసివేశారు. ప్రైవేట్ కంపెనీలు తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశం కల్పించాలని సూచించింది ప్రభుత్వం. తీరప్రాంతాల్లో దాదాపు 5 వేల రిలీఫ్ సెంటర్‌లు ఏర్పాటు చేశారు. బాధితులను ఆదుకునేందుకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ముఖ్యమంత్రి ఎమ్‌కే స్టాలిన్ ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీశారు. సహాయక చర్యల్ని పరిశీలిస్తున్నారు. 'మిగ్జాం తుఫాన్‌ని ఎదుర్కోడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉంది. మంత్రులతో పాటు ఉన్నతాధికారులంతా క్షేత్రస్థాయిలోనే ఉన్నారు. అధికారులు చెప్పిన జాగ్రత్తలు ప్రజలందరూ పాటించాలి. అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దు. ఈ తుఫాన్ ప్రభావం తగ్గిపోయేంత వరకూ అప్రమత్తంగా ఉండాలని స్టాలిన్ సూచించారు.

## మూడు రాష్ట్రాల్లో ఓటమి బాధించింది

### అయినా ఓట్ల తేడా పెద్దగా లేదు

### మళ్లీ కాంగ్రెస్ పుంజుకుంటుందని జైరామ్ రమేశ్ ట్వీట్



**న్యూఢిల్లీ,డిసెంబర్4 :** తెలంగాణ మినహా ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో ఓటమి చవి చూసింది కాంగ్రెస్. తెలంగాణలో గెలవడం కాస్త ఊరటనిచ్చినా చేతిలో ఉన్న ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌ని మాత్రం కోల్పోయింది. ఈ క్రమంలోనే ఆ పార్టీ సీనియర్ నేత, ఎంపీ జైరాం రమేశ్ కీలక ట్వీట్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఈ మూడు రాష్ట్రాల్లోనూ ఓటు షేర్ తేడా తక్కువగానే ఉందని లెక్కలతో సహా పోస్ట్ చేశారు. ఈ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అంచనాలకు తగ్గట్టుగా ఫలితాలు రాబట్టుకోలేకపోయిందని అంగీకరించారు. అయితే...ఓటు షేర్ విషయంలో మాత్రం కాంగ్రెస్ పుంజుకుందని త్వరలోనే పార్టీ యాక్టివ్ అవ్వడానికి ఇదో అవకాశంగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. 'ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అనుకున్న స్థాయిలో రాణించలేదన్న మాట వాస్తవమే. మా అంచనాలు అందుకోలేకపోయాం. కానీ ఓటు షేర్ లెక్కలు ఓసారి చూస్తే కాంగ్రెస్ మరీ వెనకబడిపోలేదని అర్థమవుతోంది. బీజేపీ, కాంగ్రెస్ మధ్య తేడా చాలా తక్కువగా ఉంది. మేం మళ్లీ పుంజుకుంటాం అని విశ్వసించడానికి ఇదే కారణం అని జైరాం రమేశ్ తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ ఓటు శాతం 46.3శాతం కాగా కాంగ్రెస్‌ది 42.2శాతం. మధ్యప్రదేశ్‌లో బిజెపి ఓటు షేర్ 48.6 శాతం కాగా కాంగ్రెస్‌కి 40.4 శాతం. ఓట్ల పోల్ అయ్యాయి. రాజస్థాన్‌లో బీజేపీకి 41.7శాతం ఓట్లు పోల్ అవ్వగా..కాంగ్రెస్‌కి 39.5శాతం ఓట్లు దక్కాయి. ఈ లెక్కల్నే ఉదాహరణగా చూపిస్తూ కాంగ్రెస్ మళ్లీ రాణిస్తుందని ధీమా వ్యక్తం చేశారు జైరాం రమేశ్. 'జుడేగా భారత్, జీతేగా ఇండియా' అంటూ చివర్లో ఓ ట్యాగ్ లైన్ పెట్టారు. విపక్ష పార్టీలన్నీ కలిసి ఏర్పాటు చేసిన ఇండియా కూటమి నినాదమిదే. లోక్‌సభ ఎన్నికలకు ముందు జరిగిన కీలకమైన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు చోట్ల ఘన విజయం సాధించింది బీజేపీ. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ బీజేపీ మధ్య గట్టిపోటీ ఉంటుందని అంచనా వేసినప్పటికీ అదేమీ కనిపించలేదు. పూర్తిగా బీజేపీవైపే మొగ్గారు ఓటర్లు. అటు ఛత్తీస్‌గఢ్‌లోనూ ఇదే జరిగింది. కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి వస్తుందని అంచనా వేశారు. కాంగ్రెస్ కూడా ఈ ఫలితాలు తమకే అనుకూలంగా వస్తాయని ధీమాగా ఉంది. కానీ చివరికి వచ్చే సరికి సీన్ మారిపోయింది.

## నామినేటెడ్ పదవుల ఖాళీ

### రాజీనామా చేసిన రమణాచారి తదితరులు

**హైదరాబాద్,డిసెంబర్4 :** తెలంగాణలో కొత్త ప్రభుత్వం రాబోతుంది. బీఆర్ఎస్ పార్టీ ఓటమితో.. కాంగ్రెస్ అధికారం చేపట్టనుంది. ఈ క్రమంలో నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు రాజీనామాలు సమర్పిస్తున్నారు. పలు కార్పొరేషన్ చైర్మన్లు, సలహాదారులు, ఓఎస్డీలు వంటి పదవుల్లో ఉన్న వారు.. తమ తమ పదవులకు రాజీనామా చేస్తున్నారు. ఇప్పటికే 15 మంది కార్పొరేషన్ చైర్మన్లు రాజీనామా చేయగా.. మరికొందరు ఇదే బాటలో ఉన్నారు. ఈ పదవులు అన్నీ నామినేటెడ్ పోస్టులు. అధికార పార్టీకి చెందిన వ్యక్తులనే నియమిస్తూ ఉంటుంది. కొత్త ప్రభుత్వం ఏర్పడనుండడంతో ఆనవాయితీ మేరకు ఆయా కార్పొరేషన్ చైర్మన్లు.. ముందుగానే ఆఫీసులు ఖాళీ చేసి వెళ్లిపోతున్నారు. ఇన్నిరోజులు బీఆర్ఎస్ ప్రభుత్వంలో పలు నామినేటెడ్ పోస్టుల్లో కొనసాగిన పలువురు రిటైర్ట్ ఉద్యోగులు, ఐఏఎస్‌లు రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం రాబోతుండడంతో తమ పదవులకు రాజీనామాలు చేస్తున్నారు. ఇంటెలిజెన్స్ ఓఎస్డీ ప్రభాకర్ రావు, టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ రాధాకిషన్ రావు, సాంస్కృతిక సలహాదారు రమణాచారి, ట్రాన్స్ కో, జెన్ కో సిఎండి దేవులపల్లి ప్రభాకర్ రావులు తమ పదవులకు సోమవారం రాజీనామా చేశారు. వీరితోపాటు రాష్ట్రంలోని పలు కార్పొరేషన్లకు ఛైర్మన్లుగా ఉన్న బీఆర్ఎస్ నాయకులు కూడా తమ పదవులకు రాజీనామాలు చేస్తున్నారు. ఇప్పటికే15 మంది ఛైర్మన్లు తమ పదవులకు రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి పంపించారు.



## తెలంగాణలో ఇక బిఆర్ఎస్ ఖాతా క్లోజ్

### కాంగ్రెస్, బిజెపిలకు మాత్రమే స్థానం


### నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ వ్యాఖ్య



**న్యూఢిల్లీ,డిసెంబర్4 :** కేసీఆర్ శకం ముగిసిందని, ఇక బీఆర్ఎస్‌కు ఇవే చివరి ఎన్నికలు అని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జోస్యం చెప్పారు. అరవింద్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఇక తెలంగాణలో కాంగ్రెస్ , బిజెపిలు మాత్రమే మనగలుగుతాయన్నారు. సంవత్సరం క్రితం వరకు తెలంగాణలో బీజేపీ చాలా స్ట్రాంగా ఉంది. సంవత్సరం కాలంలో కాంగ్రెస్ పార్టీ చాలా డెవలప్ అయి అధికారంలోకి వచ్చింది. తెలంగాణ రాజకీయాల్లో చాలా మార్పులు వచ్చాయి.. హుందాతనమైన భాష ఇప్పుడు వస్తుంది. కాంగ్రెస్ పార్టీలో ఈ తరహా భాష ఉండదని.. దాడుల సంస్కృతి ఉండదని భావిస్తున్నాం. నీచమైన రాజకీయాలకు స్వస్తి పలుకుతూ స్వచ్ఛమైన రాజకీయాలు చేద్దాం తెలంగాణలో. ఎందుకు బీజేపీకి ఎనిమిది సీట్లు వచ్చాయన్న చర్చ అవసరం. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని ప్రజలకు అర్థమైంది కాబట్టే ఈ ఫలితాలు వెలుపడ్డాయన్నారు. లిక్కర్ కేసులో కవితను జైలుకు పంపకపోవడం కూడా ఒక కారణం. దీనిపైన పార్టీలో చర్చ అవసరరమని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ. కాంగ్రెస్ పార్టీలే ఉంటాయి. కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తుంది. బలమైన అభ్యర్థి లేని చోటు నుంచి నేను పోటీ చేశాను. నా పార్లమెంటు పరిధిలో రెండు అసెంబ్లీ స్థానాలు గెలిచింది. కోరుట్ల ప్రజలందరికీ ధన్యవాదాలు... నన్ను పార్లమెంట్ అభ్యర్థిగానే చూశారు జనాలు. ఒక్క నయా పైసా పంచకుండా రాజకీయాలు చేశాను. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీచింది. అది నా నియోజకవర్గంలో కూడా ఎఫెక్ట్ చూపించింది. నా పైన గెలిచిన అభ్యర్థి రూ.34 కోట్లు ఖర్చు చేశారు. రేవంత్ కింది స్థాయి నుంచి ఈ స్థాయికి వచ్చారు. ఆయనకు నా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అరవింద్ పేర్కొన్నారు.

# దూసుకు వస్తున్న మిచాంగ్ తుఫాన్

### గంటకు 8 కిలోమీర్ల వేగంతో కదలిక



**అమరావతి,డిసెంబర్4:** మిచాంగ్ తుఫాన్ వేగంగా కదులుతోంది. నైరుతి బంగాళాఖాతంలో వాయువ్య దిశగా తుఫాను కదులుతోంది. తీవ్రతుఫాన్‌గా బలపడిన మిచాంగ్.. గంటకు 8 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. ప్రస్తుతానికి చెన్నైకి 90 కిలోమీటర్లు, నెల్లూరుకు 140 కిలోమీటర్లు, బాపట్లకు 270 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 300 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. మంగళవారంఉదయం నెల్లూరు - మచిలీపట్నం మధ్య బాపట్ల దగ్గర తీవ్రతుఫానుగా మిచాంగ్ తీరం దాటనుంది. దీని ప్రభావంతో నేడు, రేపు కూడ కోస్తాంధ్రలో చాలాచోట్ల తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడనున్నాయి. కొన్నిచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు, అక్కడక్కడ అతితీవ్రభారీ వర్షాలు పడే అవకాశం ఉంది. రాయలసీమలో చాలాచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడనున్నాయి. అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవనున్నాయి. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళరాదని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా.బి.ఆర్ అంబేద్కర్ సూచించారు. 'మిచాంగ్ తుఫాన్ తీవ్ర తుఫానుగా మారిందని, గంటకు 8 కిలోమీటర్ల వేగంతో ఏపీ వైపు దూసుకొస్తోందని ఎఓఆ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ్ మహపాత్ర తెలిపారు. సోమవారం నాడు తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఇది చెన్నైకి ఈశాన్యంగా 90 కిలోమీటర్ల దూరంలో ఉందని చెప్పారు. ఇది ఆంధ్రప్రదేశ్ తీరానికి సమాంతరంగా కదులుతుందన్నారు. ఈ రోజు నుంచి ఆంధ్రప్రదేశ్ వెంబడి గాలుల వేగం గంటకు 90-100 కి.మీ ఉందన్నారు. డిసెంబర్ 6 వరకు మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని ఆదేశించామన్నారు. ఉత్తర కోస్తా, తమిళనాడు మరియు ఏపీ, యానాంలో రెడ్ అలర్ట్ జారీ చేశామని మృత్యుంజయ్ మహపాత్ర పేర్కొన్నారు.

## లోపాలను సమీక్షించుకుంటాం: కేశవరావు



**హైదరాబాద్,డిసెబర్4 :** ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత డాక్టర్ కె. కేశవరావు అన్నారు. తెలంగాణలో ఎన్నికల ఫలితాలపై కేశవ రావు స్పందించారు. ప్రపంచం మెచ్చేలా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణలో అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది అని చెప్పుకొచ్చారు. ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించడానికి కారణాలను లోతుగా అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. తమ లోపాలను కచ్చితంగా సమీక్షించుకుంటావ ఎన్నారు. కొత్తగా కొలువు తీరబోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు దిశగా కొత్త ప్రభుత్వం పని చేయాలని కోరుకుంటున్నట్లు కేకే వెల్లడించారు. ఈ మేరకు సోమవారం పత్రికా ప్రకటన విడుదలైంది.

## రేవంత్ రెడ్డే సిఎం పదవికి అర్హుడు

### కాంగ్రెస్‌ను గెలిపించిన నేత అన్న విహెచ్



**హైదరాబాద్,డిసెబర్4 :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు చేర్చి, అధికారంలోకి రావడానికి కారణమైన రేవంత్ రెడ్డి మాత్రమే సిఎం పదవికి అర్హుడని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అభిప్రాయపడ్డాడు. ఆయన ఎంతో తిరిగి పార్టీని గెలిపించారని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించింది. మొత్తం 64 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. ఈ క్రమంలో సీఎం అభ్యర్థి ఎవరనే చర్చ పార్టీలో జోరుగా సాగుతోంది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డే సీఎం అవుతారనే ప్రచారం కూడా జరుగుతోంది. గచ్చిబౌలిలోని ఎల్లా హోటల్‌లో సీఎల్పీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. సీఎం ఎంపిక విషయంలో అధిష్టానం తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సీఎం కాండిడేట్‌పై సీనియర్ నేత వి.హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డే సీఎం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఆయనే ఎక్కువ కష్టపడ్డారు. 80 నియోజకవర్గాల్లో ప్రచారం చేశారు. నేను రేవంత్ సీఎం కావాలనుకుంటున్న. ఆయనకే నా మద్దతని వీహెచ్ ప్రకటించారు.

## ఒక్క గంట కరెంట్ పోయినా నిలదీస్తాం

### మాజీమంత్రి నిరంజన్ రెడ్డి హెచ్చరిక



వనపర్తి,డిసెబర్4 : ఓడినా తాఆము ప్రజల కోసం పనిచేస్తామని, నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యలను ఎత్తి చూపు తామని... ఒక్క గంట కరంటు ఆగినా వెంటాడుతాం.. వేటాడుతామని మాజీ మంత్రి నిరంజర్ రెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతుబంధు ఇవ్వాలన్నారు. వ్యవసాయం గెలిచినప్పుడు ఎగరలేదు.. ఓడినప్పుడు బాధపడను. నా ఓటమి నన్ను బాధ పెట్టలేదు. కానీ, కేసీఆర్ కామారెడ్డిలో ఓడిపోవడం బాగా కలచివేసిందన్నారు. ప్రధానమంత్రిగా పోటీ చేసిన ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ఎందరో సీఎం అభ్యర్థులు కూడా ఓడిపోయారని గుర్తు చేశారు. ఓడిపోయానని ఎక్కడికి వెళ్లను.. గ్రామాల్లో తిరుగుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆచరణ సాధ్యం కానీ హామీలను కాంగ్రెస్ వాళ్లు ఇచ్చారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు మోస పోయాము అనే విషయం తెలుసుకోవడానికి ఎక్కువ సమయం పట్టదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పారుతున్న కాల్వలు.. పండుతున్న పంట పొలాలు, కనిపిస్తున్న విద్యాసంస్థలు, ఏదుల రిజర్వాయర్, మార్కెట్ యార్డు మమ్మల్ని గుర్తు చేస్తాయి. నన్ను మరిపించడం ఎవరి తరం కాదన్నారు. ఫలితాలను సమీక్షించుకొని ముందుకెళ్తామన్నారు.

## కొత్త ఓటర్లంతా ఎపికి తరలాలా

### విజయసాయి విమర్శలు

**హైదరాబాద్,డిసెంబర్4 :** యువ ఓటర్ల కోసం 'టీడీపీ మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్' ఫోరం పేరుతో యువ ఓటర్ల కోసం కూకట్‌పల్లిలోని ఒక ఫంక్షన్ హాల్లో టీడీపీ మద్దతు దారులు ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అభిమానలు, యువ ఓటర్లు పాలుపంచుకోవాలని ఓ ప్రకటనలో తెలిపారు. అయితే ఈ కార్యక్రమంపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై ఎక్స్‌లో తీవ్ర విమర్శలు చేశారు. చంద్రబాబు గారి గుణమే... స్ట్రాటెజీల పేరుతో కుట్రలకు పాల్పడడం. యువ ఓటర్లు మొదటి ఓటు అఃఔకు వేయాలట! ఆయన సామాజికవర్గం వారు కూకట్‌పల్లిలో సోమవారం ఒక సదస్సును ఏర్పాటు చేస్తున్నారు. దీని ఉద్దేశం ఏమిటంటే కొత్త ఓటర్లంతా ఏపీకి తమ ఓట్లను బదిలీ చేయించుకుని వివిధ కేసుల్లో నిందితుడైన బాబు గారిని భుజాలపై మోయాలట' అని విజయసాయి ఎక్స్‌లో ఎద్దేవ చేశారు.

## సింగరేణిలో మోగిన ఎన్నికల నగారా

### 27న ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు

**కరీంనగర్,డిసెంబర్4 :** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ముగిసి రెండు రోజులు కాకముందే సింగరేణిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి తేదీని ఖరారు చేశారు. సింగరేణిలో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలకు సంబంధించి గతంలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ ప్రక్రియ చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కావడం, సింగరేణి ఎన్నికలను నిర్వహించే పరిస్థితి లేకుండా పోవడంతో అసెంబ్లీ ఎన్నికల తర్వాత నిర్వహించాలని నిర్ణయించారు. సోమవారం హైదరాబాద్‌లో డిప్యూటీ లేబర్ కమిషనర్ సింగరేణి ఎన్నికల అధికారి శ్రీనివాసులు సమక్షంలో జరిగిన సమావేశంలో టీబీజీకేఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట్రావు, మిర్యాల రాజిరెడ్డితోపాటు జాతీయ సంఘాల నాయకులు ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, సీఐటీయూ, హెచ్ఎంఎస్, బీఎంఎస్, విప్లవ కార్మిక సంఘాలైన ఐఎఫ్‌టీయూ, ఇతర సంఘాల నాయకులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించి ఏకాభిప్రాయానికి రావడంతో 27న ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈమేరకు సింగరేణి వ్యాప్తంగా ఉన్న కార్మికుల ఓటరు లిస్టును ఎన్నికల అధికారి కార్మిక సంఘాల నాయకులకు అందజేశారు.

## కొత్త శాసనసభ ఏర్పాటు చేస్తూ గెజిట్ జారీ

సచివాలయంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మేరకు జీఏడీ ఛాంబర్లను సిద్ధం చేస్తోంది. అధికారులు పాత బోర్డులను తొలగించారు. ప్రభుత్వ సలహాదారుల కార్యాలయాలను సిబ్బంది ఖాళీ చేశారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో మీడియాకు ప్రత్యేక గది కేటాయించారు. మరోవైపు కొత్త ప్రభుత్వం కొలువుదీరనున్నది. సీఎం ప్రమాణస్వీకారానికి రాజ్‌భవన్‌లో ఏర్పాట్లు జరుగనున్నది. కాంగ్రెస్ బృందం సైతం గవర్నర్‌ను కలువనున్నది. కాంగ్రెస్ శాసన సభాపక్షనేతగా ఎన్నికైన వారి పేరును గవర్నర్‌కు నివేదించి.. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరనున్నారు. అనంతరం సీఎల్పీ నేతకు డిజిగ్నేటెడ్ సీఎం హోదా ఇచ్చి గవర్నర్ ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించనున్నారు. ఇదిలా ఉండగా.. అసెంబ్లీ ఎన్నికల్లో మెజారిటీని సాధించిన కాంగ్రెస్ పార్టీ సీఎం అభ్యర్థి ఎంపిక కోసం ఎమ్మెల్యేలతో సమావేశమైంది. ఈ క్రమంలో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ను సోమవారం ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ కలిశారు. తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థుల జాబితాను గవర్నర్ కు అందజేశారు. మరోవైపు ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్ సన్నద్ధమవుతోంది.. పార్టీ అధిష్టానం.. కాంగ్రెస్ సీనియర్ నేతలతో పలు సమావేశాలు నిర్వహించారు. ఎమ్మెల్యేల అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఎమ్మెల్యేల అభిప్రాయాలను ఢిల్లీ ఏఐసీసీకి పంపారు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్. ఏఐసీసీ నిర్ణయం ప్రకారం సీఎల్పీ నేతను ఎన్నుకోనున్నారు. సీఎల్పీ నేతగా, సీఎం అభ్యర్థిగా దాదాపు రేవంత్ రెడ్డి పేరు ఖారారైనట్లు తెలుస్తోంది.. సీఎల్పీ నాయకుడు ఎవరన్నది ఇంకా తేలలేదు. సీఎల్పీ నేత ఎంపిక బాధ్యతను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఎమ్మెల్యేలు అప్పగించారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఏకవాక్య తీర్మానాన్ని భట్టి విక్రమార్క, సీతక్క, పలువురు ఎమ్మెల్యేలు బలపరిచారు. అయితే, ఎల్పీ సమావేశం గచ్చిబౌలిలోని ఎల్లా హోటల్ జరుగుతున్నది. హోటల్ నుంచి పలువురు ఎమ్మెల్యేలు వెళ్లిపోయారు.

# సిటీలో ఒక్కసీటు గెల్చుకోలేకపోయాం

### కిషన్ రెడ్డి వైఫల్యంపై పార్టీలో విమర్శలు

**హైదరాబాద్,డిసెబర్4 :** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఆ పార్టీలో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తెలంగాణ ఎన్నికల్లో పార్టీ వైఫల్యానికి ఆయనదే బాధ్యతన్న విమర్శలు పెరిగాయి. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఒక్క ఎమ్మెల్యేను కూడా గెలిపించుకోలేదు.. సొంత నియోజకవర్గం అంబరుపేటలో కూడా బీజేపీ అభ్యర్థి కృష్ణాయాదవ్ ఓటమిపాలయ్యారు. కేంద్రమంత్రిగా ఉండి ఒక్క ఎమ్మెల్యేను కూడా గెలిపించుకోలేని కిషన్ రెడ్డి అధ్యక్షుడిగా విఫలయ్యారంటూ బీజేపీ క్యాడర్ విమర్శిస్తోంది.కాగా తెలంగాణలో బీజేపీ మెరుగుపడింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 7 శాతం ఓట్లతో కేవలం ఒక్క సీటును మాత్రమే గెలుచుకున్న పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 8 సీట్లతో పాటు.. 14 శాతం ఓట్ షేర్ సాధించింది. 19 స్థానాల్లో రెండో స్థానాల్లో పార్టీ అభ్యర్థులు నిలిచారు. కామారెడ్డిలో సీఎం కేసీఆర్, పీసీసీ చీఫ్ రేవంత్‌లను ఓడించి బీజేపీ అభ్యర్థి వెంకటరమణరెడ్డి సంచలనం నమోదు చేశారు. హైదరాబాద్ గోషామహాల్ నుంచి రాజసింగ్ హ్యాట్రిక్ సాధించారు. ఈటల రాజేందర్ పోటీ చేసిన రెండు స్థానాల్లో ఓడిపోయారు. దుబ్బాక సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందనరావు భారీ తేడాతో ఓడిపోయారు. ఎంపీలు సోయం బాపూరావు, ధర్మపురి అర్వింద్, బండి సంజయ్ ఓటమి చెందారు. బీజేపీకి బీసీ సీఎం, ఎస్సీ వర్గీకరణ అంశాలు కలిసొచ్చాయి. అయితే జనసేనతో బీజేపీ పొత్తు అంతగా ప్రభావం చూపలేదు. లక్ష్మణ్ నియజకవర్గం ముషీరాబాద్‌లోనూ బీజేపీ అభ్యర్థి ఓటమి చెందారు. దీనిపై పార్టీలో ఎలాంటి చర్చ జరుగుతుందన్నది చూడాలి.



## తెలంగాణలో భారీ వర్షాలు

### హెచ్చరించిన వాతావరణ శాఖ



**హైదరాబాద్,డిసెబర్4 :** రాష్ట్రంలో రాగల రెండు రోజుల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులతోపాటు గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. భూపాలపల్లి, జయశంకర్, ములుగు, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంటూ ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది.కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, జనగామ, యాదాద్రి భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కూరుస్తాయని చెప్పింది. వరంగల్, హన్మకొండ, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, జనగాం, యాదాద్రి భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేటతో పాటు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# ఢిల్లీకి మారిన కాంగ్రెస్ సీన్

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. ఏఐసీసీ పరిశీలకుల నేతృత్వంలో ఎల్లా హోటల్‌లో సీఎల్పీ సమావేశం జరిగింది. సీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి ఎంపిక బాధ్యతను ఎమ్మెల్యేలు అధిష్ఠానానికి అప్పగిస్తూ ఏకవాక్య తీర్మానం చేశారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఏకవాక్య తీర్మానం ప్రవేశపెట్టగా.. భట్టి విక్రమార్క, సీతక్కతో పాటు పలువురు ఎమ్మెల్యేలు బలపరిచారు. సాయంత్రం వరకు ముఖ్యమంత్రి పేరును అధిష్ఠానం ప్రకటిస్తారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో రాజ్‌భవన్‌లో సీఎం ప్రమాణానికి సైతం ఏర్పాట్లు జరిగాయి. అయితే, సీఎల్పీలో సీఎం ఎవరనేదానిపై కొలిక్కి రాలేదు. గంటల పాటు సీనియర్ నేతలతో డీకే శివకుమార్‌తో పాటు ఏఐసీసీ పరిశీలకులు చర్చలు జరిపారు. అయినా సీఎం ఎంపిక వ్యవహారం ఇంకా కొలిక్కి రాలేదని సమాచారం. సమావేశం జరిగిన గచ్చిబౌలిలోని ఎల్లా హోటల్ నుంచి సీనియర్ నేతలు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ వెళ్లిపోయారు. నలుగురు నేతలు సమావేశం నుంచి బయటకు వెళ్లిపోవడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఆ తర్వాత డీకే శివకుమార్‌తో పాటు



నలుగురు ఏఐసీసీ పరిశీలకులను కాంగ్రెస్ అధిష్ఠానం ఢిల్లీకి పిలిచింది. దీంతో ఐదుగురు నేతలు ఢిల్లీకి పయణమయ్యారు. చర్చలకు సంబంధించిన సారాంశంపై పరిశీలకులు అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లనున్నారు. పరిశీలకులు, డీకే శివకుమార్ కలిసి కాంగ్రెస్ ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గేతో మంగళవారం ఉదయం సమావేశం కానున్నట్లు తెలిసింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు మంత్రివర్గ కూర్పుపై సమాలోచనలు చేసి.. తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

## జనగామ జడ్పీ చైర్మన్ పాగాల హఠాన్మరణం

**జనగామ,డిసెంబర్4 :** బీఆర్ఎస్ పార్టీలో విషాదం చోటుచేసుకుంది. గుండెపోటుతో జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి మృతిచెందారు. ఆయన బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడిగా సేవలు అందిస్తున్నారు. అయితే నేటి సాయంత్రం ఆయనకు ఛాతీలో నొప్పి రావడంతో హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సంపత్ రెడ్డి తుదిశ్వాస విడిచారు. హార్ట్ స్ట్రోక్ తో రోహిణి హాస్పిటల్ లో సంపత్ రెడ్డి కన్నుమూశారని బీఆర్ఎస్ శ్రేణులు తెలిపాయి.

## కొత్త ఎమ్మెల్యేలకు కెసిఆర్ శుభాకాంక్షలు



**గజ్వేల్,డిసెంబర్4 :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ పార్టీ అధినేత చంద్రశేఖరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. కెసిఆర్ పిలుపుతో ఫామ్‌హౌజ్‌కు వెళ్లిన ఎమ్మెల్యేలతో కెసిఆర్ భేటీ అయ్యారు. అంతకు ముందు తెలంగాణ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. అనంతరం అక్కడి నుంచి ఎమ్మెల్యే ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం.

## ట్రాన్స్‌కో,జెన్‌కో సిఎండి పదవికి ప్రభాకర్ రావు రాజీనామ

పదవీ కాలానికి సీఎండీగా ప్రభుత్వం నియమించి నప్పటికీ.. తర్వాత పదవీ కాలాన్ని పొడిగిస్తూ వస్తున్నది. తాజాగా ఆయన తన పదవికి రాజీనామా చేశారు. దీంతో 54 ఏండ్లపాటు సంస్థకు సేవలు అందించారు. తన పదవీ కాలంలో విద్యుత్ శాఖకే ఆయన వెలుగులు పంచి వన్నె తెచ్చారు. తెలంగాణ రాష్ట్రం వస్తే చీకట్లు కమ్ముకుంటాయని జరిగిన ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి 2014లో సీఎం కేసీఆర్ 24 గంటల నిరంతరం కరెంటు ఇచ్చే పనికి శ్రీకారం చుట్టారు. చీకట్లను చీల్చుకుంటూ విద్యుత్ వెలుగులను పంచడానికి ముందుకు సాగిన కేసీఆర్‌కు ఆయన ఒక కార్యకర్తగా కృషిచేశారు. తనకు అప్పగించిన బాధ్యత ల మేరకు నిరంతర విద్యుత్ అందించడంలో నిరంతరాయంగా పనిచేశారు.

# రేవంత్ తొలినాళ్ల ఫోటో వైరల్

### సోషల్ మీడియాలో జర్నలిస్టుగా పనిచేసిన నాటి ఫోటో

**హైదరాబాద్,డిసెంబర్4 :** తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన విజయాన్ని అందుకుంది. ఈ గెలుపు వెనుక ప్రధానంగా రేవంత్‌రెడ్డి పేరే వినిపిస్తోంది. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి పార్టీని ముందుండి నడిపించి విజయతీరాలకు చేర్చిన ఘనత రేవంత్‌రెడ్డికే దక్కుతుంది. ఇక ముఖ్యమంత్రి పీఠాన్ని అదిరోహించనున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌తో ఉన్న స్మృతులను స్నేహితులు, శ్రేయోభిలాషులు గుర్తు చేస్తుకుంటున్నారు. తాజాగా జర్నలిస్టుగా పని చేస్తున్న సమయంలో సాటి సహోద్యోగులతో దిగిన ఓ ఫొటో సోషల్ మీడియాలతో తెగ వైరల్ అవుతోంది. మూడు దశాబ్దాల క్రితం జాగృతి అనే వార పత్రికలో రేవంత్ జర్నలిస్టుగా పని చేశారు. ఆ సమయంలో తోటి కొలిగ్స్‌తో దిగిన ఆ నాటి స్మృతులను గుర్తుకు తెచ్చుకుంటున్నారు. తెలంగాణకు కాబోయే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇతనే అంటూ ఆ నాటి చిత్రాన్ని పలువురు సోషల్ మీడియాలో పంచుకున్నారు. ప్రస్తుతం అది సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. నెటిజన్లు పలు రకాలుగా ఆసక్తికర ట్వీట్లు చేస్తున్నారు. ప్రజల్ని మంత్రముగ్ధుల్ని చేసేలా ప్రసంగించడంలో రేవంత్ దిట్ట. వేదిక ఏదైనా.. పక్కన ఎంత పెద్ద నాయకుడున్నా.. ఆయన ప్రసంగానికి ఫిదా అయిపోవాల్సిందే. ఇదే రేవంత్‌కు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. కాంగ్రెస్‌లో చేరిన అనతి కాలంలోనే పీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికవడం, కుదేలైన కాంగ్రెస్‌ను బీఆర్ఎస్ పార్టీని ఢీకొట్టే స్థాయికి తీసుకెళ్లడం ఆయనకే సాధ్యమైంది. 'ఈ రాష్ట్రానికి ఎప్పుడో ఒకప్పుడు ముఖ్యమంత్రిని అవుతా. అదే నా లక్ష్యం' అంటూ చిన్న వయసులోనే రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలను ఆయన స్నేహితులు గుర్తుచేస్తున్నారు. దీన్నిబట్టే ఆయన ఎంత నిష్టగా లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నారో, దాన్ని చేరుకోవడానికి ఎంత పట్టుదలగా పనిచేశారో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుత పీసీసీ చీఫ్, కాబోయే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జర్నలిస్టు నుంచి సీఎం కుర్చీ దాకా ఆయన ప్రస్థానం ఇలా సాగింది. అనుముల రేవంత్‌రెడ్డి.. బాల్యం నుంచే ఆయనదో ప్రత్యేక శైలి. దూకుడు స్వభావం. తెలంగాణ రాష్టాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి పదేళ్ల తర్వాత రాష్ట్రంలో అధికారాన్ని 'హస్త'గతమయ్యేలా చేసిన వ్యక్తి. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే పార్టీని గద్దెనెక్కించిన నేత. ఆయన ప్రతి అడుగూ సంచలనమే. రేవంత్ రాజకీయ ప్రస్థానంలో ప్రతి దశా ఆసక్తికరమే. కింద పడిన ప్రతిసారీ మళ్లీ ఒక మెట్టు పైకి ఎదిగారే తప్ప.. ఎన్నడూ కుంగిపోలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన వెంటనే లోక్‌సభ ఎన్నికల్లో గెలవడం.. తనను రాజకీయంగా ఇబ్బంది పెట్టిన కేసీఆర్ పతనం కోసమే పనిచేయడం.. అనుకున్నది సాధించడం ఆయనకే చెల్లింది! 'ఈ రాష్ట్రానికి ఎప్పుడో ఒకప్పుడు సీఎం అవుతా' అంటూ 22 ఏళ్ల క్రితమే చెప్పిన రేవంత్.. అదే లక్ష్యంతో పనిచేశారు. 1969 నవంబరు 8న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి దగ్గరలోని కొండారెడ్డిపల్లిలో అనుముల నర్సింహారెడ్డి, రామచంద్రమ్మ దంపతులకు రేవంత్‌రెడ్డి జన్మించారు. ఆయనకు ఏడుగురు సోదరులు, ఒక సోదరి ఉన్నారు. వీరిది సాధారణ రైతు కుటుంబం. రేవంత్‌కు చిన్ననాటి నుంచే రాజకీయాలంటే ఆసక్తి. ఆరెస్సె?సలో చురుగ్గా పనిచేసేవారు.ఏవీ కాలేజీలో డిగ్రీ చదువుతున్న రోజుల్లో ఏబీవీపీలో పనిచేశారు. డిగ్రీ పూర్తయిన తర్వాత కాంగ్రెస్ నేత జైపాల్‌రెడ్డి తమ్ముడి కుమార్తె గీతారెడ్డిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. అప్పట్లో ఈ పెళ్లి కూడా సంచలనమే. రేవంత్ దంపతులకు ఒక కుమార్తె నైమిషారెడ్డి. తొలుత ప్రింటింగ్ ప్రెస్ నిర్వహించారు. తర్వాత రేవంత్.. జూబ్లీహిల్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని కూడా విజయవంతంగా నిర్వర్తించారు. 2004లో కొంత కాలం టీఆర్ఎ?సలో పనిచేసి, కల్వకుర్తి అసెంబ్లీ టికెట్ ఆశించారు. కానీ, దక్కలేదు. దీంతో 2006లో మిడ్జిల్ మండలం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి జడ్పీటీసీ సభ్యుడిగా గెలుపొందారు. స్థానిక సంస్థల కోటాలో మహబూబ్‌నగర్ శాసనమండలి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. 2007లో టీడీపీలో చేరారు. 2009లో కొడంగల్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2014లోనూ గెలిచారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2015 మే 15న ఆయన ఓటుకు నోటు కేసులో అరెస్టయి, జైలుకు వెళ్లారు. ఈ సమయంలోనే ఆయన కేసీఆర్‌కు సవాలు విసిరారు. 'నా సమయం వచ్చినప్పుడు నీ అంతు చూస్తా' అని వ్యాఖ్యానించారు. కూతురి పెళ్లి సమయంలో తనను అరెస్ట్ చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. తర్వాత 2017లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018లో కొడంగల్ నుంచి బరిలో నిలిచి ఓడిపోయారు. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 2021లో టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు.

# తెలంగాణలో బిజెపి గ్రాఫ్ పెరిగింది



పెట్టుకుని ముందుకెళ్తాం. ఈ ఎన్నికలో ఎలాంటి ఫలితాలు వచ్చినప్పటకీ, పూర్తి స్థాయిలో విజయ లక్ష్యంతో ముందుకు వెళ్తాం. శాసన సభ ఎన్నికల్లో మా నాయకులు డోర్ టు డోర్ వెళ్లినప్పుడు.. ఈసారి ఎవరికి వేసినా.. పార్లమెంటు ఎన్నికల్లో మేం ప్రధాని మోడీకి అండగా ఉంటామని ప్రజలు స్పష్టంగా సంకేతాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాకు వచ్చిన 8సీట్లు ఉన్నప్పటికీ కూడా80సీట్లు బలాన్ని కూడగట్టుకుని వచ్చే శాసనసభ ఎన్నికల్లో ముందుకు వెళ్తామని చెప్పారు. ముఖ్యంగా ఈ ఎన్నికలను విశ్లేషించుకుంటామని, ఈ ఫలితాలను సవాల్ గా తీసుకుంటానమి.. రానున్న రోజుల్లో మరింత కసితో పనిచేస్తామన్నారు. వచ్చే 5 ఏళ్లు ఒక నిర్మాణత్మక ప్రతిపక్ష పార్టీగా ప్రజల సమస్యలే బీజేపీ గుండె చప్పుడగా వినిపించే పార్టీగా బీజేపీ పోరాడుతుందని చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి కోసం ఏ విధంగా అంకిత భావంతో పని చేశామో.. అదేవిధంగా పనిచేస్తామని చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని.. ఎటువంటి వివక్ష చూపకుండా ముందుకెళ్తామని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చినటువంటి తీర్పును బీజేపీ పార్టీ గౌరవిస్తుందని అన్నారు. మేము ఐదేళ్లుగా చేసిన పోరాటం.. కాంగ్రెస్ పార్టీకి లాభం చేకూరినప్పటికీ.. అదే పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్తామని చెప్పారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో అద్భుతమైన ఫలితాలు తీసుకొచ్చే విధంగా పనిచేస్తామన్నారు. దేశంలో ప్రధాని మోడీ నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని.. గత ఎన్నికల్లో నాలుగు స్థానాల్లో బీజేపీని గెలిపించడం జరిగిందన్నారు.. ఈ సారి కూడా మెజార్టీ స్థానాలను బీజేపీని గెలుపించుకునే ప్రయత్నంలో మేము త్వరలోనే అన్ని స్థాయిల్లో సమీక్షలు నిర్వహించుకుని.. సమగ్రమైన ప్రణాళికతో ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి అన్నారు.

# తెలంగాణలో మరోమారు బిజెపి వైఫల్యం !

తెలంగాణలో అధికారం వస్తుందన్న ప్రతిసారీ బిజెపి తప్పులో కాలేస్తోంది. ఉమ్మడి ఎపిలో బలంగా పాతుకు పోతున్న తరుణంలో టిడిపితో అంటకాగడంతో దాని ఇమేజ్ పూర్తిగా దెబ్బతింది. తెలంగాణ ఏర్పాటుకు అనుకూలంగా పార్లమెంటులో మద్దతు తెలిపి తనవంతు పాత్ర పోషించినా దానిని పెద్దగా ప్రచారం చేసుకోలేక పోయింది. ఆనాడు సుష్మాస్వరాజ్ ప్రత్యేక తెలంగాణకు అనుకూలంగా నిర్ణయం తీసుకోకపోతే తెలంగాణ ఏర్పాటయ్యేది కాదు. విపక్షంగా తాము మద్దతు ఇస్తున్నామన్న విషయాన్ని గట్టిగా ప్రచారం చేసుకోలేక పోయారు. సరికదా ఏదో ఓ సందర్భంలో తెలంగాణ విషయంలో మోడీ విషం కక్కుతూ వచ్చారు. తల్లిని చంపి బిడ్డను రక్షించారనో..విభజన సరిగా జరగలేదనో అంటూ వచ్చారు. దీనికితోడు విభజన సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారు. ఇచ్చిన ఏ హామీని సక్రమంగా అమలు చేయలేదు. ఇకపోతే వీటన్నింటిని పట్టించుకోకున్నాప్రజలు మెల్లగా బిజెపి వైపు మొగ్గుచూపారు. కెసిఆర్ అవినీతి పాలనను అంతమొందించాలంటే బిజెపికి మాత్రమే సాధ్యమని నమ్మారు. ఈక్రమంలో తెలంగాణ లో బిజెపిదే తదుపరి అధికారం అన్న దిశగా పార్టీ ఎదిగింది. బండి సంజయ్ నియామకం తరవాత పాదయాత్రలతో ప్రజల్లో ఊపు తెచ్చారు. తెలంగాణలో పార్టీ ఎదుగుతున్న క్రమంలో ఒక్కొక్కరే పార్టీలో చేరారు. కెసిఆర్‌ను ఢీకొనే దమ్ము బిజెపికి మాత్రమే ఉందన్న భావన ప్రజల్లో బలంగా నాటుకున్న తరుణంలో ఎన్నికల ముందు బిజెపి నాయకత్వం తీసుకున్న నిర్ణయం పార్టీని అఃథపాతాళానికి తొక్కింది. పరుగులు తీస్తున్న బండికి బ్రేకులు వేసుకుంది. నాయకత్వాన్ని మార్చడంతో పాటు..బిఆర్‌ఎస్‌కు అనుకూ లంగా నిర్ణయాలు తీసుకోవడం మొదలు పెట్టింది. తాము అధికారంలోకి రావడమెలా అన్నదానిని పక్కన పెట్టి కాంగ్రెస్‌ను అధికారానికి దూరం చేయడమేలా అన్న సూత్రంతో బిఆర్‌ఎస్‌తో లోపాయకారి ఒప్పందం చేసుకుందన్న ప్రచారం ప్రజల్లో బాగా వ్యాప్తిం చెందింది. అదే తెలంగాణ ఎన్నికల్లో ఫలితం చూపింది. ప్రజలు బిజెపిని నమ్మలేదు. కేవలం 8 సీట్లతో సరిపుచ్చారు. ముందుగా ఉన్న పద్దతిలో బండి నడిచివుంటే తెలంగాణలో అధికారంలోకి రాకున్నా..కనీసం 20కి తక్కువగా సీట్లు వచ్చేవి కావని విశ్లేషణలు ఉన్నాయి. అప్పుడు ప్రభుత్వం ఏర్పాటులో బిజెపి నిర్ణయాత్మకంగా ఉండేది. బండి సంజయ్ ఉన్ననాటి ఊపు కొనసాగివుంటే పార్టీలో చేరిన వారెవ్వరూ పార్టీని వీడేవారు కాదు. పార్టీని అధికారం దగ్గరకు తీసుకుని వెళ్లి ఉండేవారు. పార్టీలో చేరిన వారే కాకుండా కొత్తగా అనేకులు పార్టీలో చేరేందుకు సిద్దమయినా..ఇది కెసిఆర్‌తో కొట్లాడే పార్టీ కాదని నిర్ణయించుకున్నారు. లిక్కర్ కేసులో ఊకదంపుడు ఉపన్యాసాలు, కెసిఆర్ అవినీతిపై ఒక్కటంటే ఒక్క చర్య తీసుకోక పోవడం వంటి చర్యలన్నీ బిజెపిని తెలంగాణలో ఎదగకుండా చేశాయి. దీనిని కాంగ్రెస్ అంది పుచ్చుకుందనే చెప్పాలి. రేవంత్ రెడ్డి ఈ అవకాశాన్ని బాగా మలచు కున్నారు. కాంగ్రెస్ అధిష్టానం కూడా పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. కెసిఆర్ అవినీతిపై నేరుగా పోరాటానికి దిగింది. కాంగ్రెస్ మాత్రమే ప్రజాస్వామ్య పునరద్దరణ చేయగలదన్న నమ్మకాన్ని ప్రజల్లో కలిగించింది. బిజెపి వైఫల్యంతో కెసిఆర్ వ్యతిరేకతను అందిపుచ్చుకున్న కాంగ్రెస్ అనూహ్యంగా దూసుకుని వచ్చింది. బిజెపి, బిఆర్‌ఎస్ ఒక్కటేనని ప్రచారం చేసింది. ఢిల్లీ మద్యం స్కామ్‌లో కవితను ఎందుకు అరెస్ట్ చేయలడం లేదంటే సూటిగా ప్రశ్నించింది. లిక్కర్ స్కాంలో ఫోన్లు మార్చి డబ్బు తీసుకున్న బీఆర్‌ఎస్ నేతలు కూడా జైలుకు వెళ్లే సమయం తప్పకుండా వస్తుందని ప్రధాని మోడీ హెచ్చరించినా పట్టించుకోలేదు. ఇది మోదీ గ్యారెంటీ, ఈ గ్యారెంటీకి తిరుగుండదని చెప్పినా ప్రజల్లో విశ్వాసం కలగలేదు. ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, యోగి ఆదిత్యానాథ్, నడ్డా తదితరులంతా ప్రచారం చేసినా బిజెపి కేవలం ఏడు సీట్లు మాత్రమే గుల్చుకుంది. గోషామహల్‌లో మాత్రం రాజాసింగ్ సొంత ప్రతిష్టతో గెలుస్తున్నారు. ఇలా ఎందుకు చేశామన్న ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే గత అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్‌పేట నుంచి కిషన్ రెడ్డి ఓటమి చెందారు. తరవాత సికింద్రాబాద్ నుంచి ఎన్నికై కేంద్రమంత్రి పదవిని పొందారు. ఈ క్రమంలో సొంత నియోజకవర్గం అంబర్‌పేటలో పట్టు సాధించుకోలేక పోయారు. అలాగే బిజెపి నుంచి రాజ్యసభ పొందిన లక్ష్మణ్‌ది ముషీరాబాద్ నియోజకవర్గం. ఈ రెండుచోట్లా బిజెపి ఘోర పరాజయం పొందింది. ఇకపోతే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో ఉధృత ప్రచారమే చేశారు. కాంగ్రెస్‌ను విమర్శించడం తగ్గించి కేసీఆర్ అవినీతిపై విమర్శలు సంధించారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతు నివ్వడం ద్వారా, జనసేనతో పొత్తు ఏర్పర్చుకోవడం ద్వారాతెలంగాణలో కొత్త వ్యూహానికి తెరతీశారు. ప్రాజెక్టుల్లో అవినీతి, నిరుద్యోగం, ధరణి పేరిట అక్రమాలు, ఫామ్ హౌజ్‌లో విశ్రమించడం, మూఢనమ్మకాలు వంటి అనేక అంశాలను ప్రస్తావించారు. ఇప్పటి వరకూ బీజేపీ నేతలె వరూ ఇలాంటి విమర్శలు చేసినప్పటికీ ప్రజలు పెద్దగా పట్టించుకోలేదు. కాని ప్రధాని తన బహిరంగ సభల ద్వారానూ, రోడ్ షోల ద్వారానూ మళ్లీ బీజేపీకి ఒక ఊపు తెచ్చే ప్రయత్నం చేశారు. అయినా తెలంగాణ ప్రజలు నమ్మలేదు. ఇదంతా బిఆర్‌ఎస్, బిజెపిల అవగాహన మాత్రమే అనుకున్నారు. అందుకే బిజెపిని ఆదరించలేదు. బీజేపీ, బీఆర్‌ఎస్ రెండూ ఒకటేనన్న ప్రచారాన్ని తిప్పికొట్టాలనుకున్నా.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. చివరి రోజుల్లో మోదీ రంగంలోకి దిగడం వల్ల కూడా బీజేపీకి ప్రయోజనం కలగలేదు. బిజెపికి చెందిన ముఖ్యనేతలు ఓటమి చెందడం చూస్తే... ప్రధాని మోడీని కూడా ప్రజలు పట్టించుకోలేదు. పార్టీ ఎంపిలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయం బాపూరావులు ఓడారు. పార్టీలో కీలకనేతగా ఉన్న ఈటలె రాజేందర్ రెండు పడవల్లో కాలు పెట్టి కొట్టుకు పోయారు. ఇలా ఎదుకు జరిగిందో ఆత్మవిమర్శ చేసుకుంటుందా అన్నది చూడాలి. అయితే జరిగిన నష్టం వల్ల ఇప్పట్లో కోలుకోవడం మాత్రం కల్ల. పార్టీని ఒక్కొక్కరే వీడుతున్నా పట్టించుకోక పోవడం కూడా బిజెపి అసమర్థతను బయటపెట్టింది.

## ప్రజాసేవలో మేటి... రారెవరూ ఆయనకు సాటి...

### డిసెంబర్ 5... హయగ్రీవాచారి వర్ధంతి



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

రాజకీయాలలో రాణించడం అంత సులువేమీ కాదు. ప్రజలను నిత్యం అంటిపెట్టుకుని, వారి సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజా సేవకు అంకితం అయినా, ప్రజా ప్రతినిధులపై అసం తృప్తి ఉండడం అత్యంత సహజం. అందునా ఒక ప్రజా ప్రతినిధి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సెగ్మెంట్ ను కాకుండా, ఇతర నియోజక వర్గం నుండి గెలుపొందడం చాలా అరు దైన విషయమే. అలా మూడు నియోజక వర్గాల నుండి విజయం సాధించి రాష్ట్ర శాసనసభకు వెళ్ళిన అరుదైన నేతగా గుర్తింపు పొందారు వరంగల్ జిల్లాకు చెందిన హయగ్రీవాచారి. అంతే కాదు. నలుగురు ముఖ్యమంత్రుల వద్ద మంత్రిగా పని చేసిన ఘనతను దక్కించుకున్న గొప్ప ప్రజా ప్రతినిధి ఆయన.వాస్తవంగా హయగ్రీవాచారి వరంగల్ జిల్లా ధర్మసాగర్ వాసి. ఆయన స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గం జనరల్‌గా ఉన్నప్పుడు అక్కడ ఒకసారి గెలిచారు. అలాగే ధర్మసాగర్ నుండి రెండు సార్లు, హన్మకొండ నుంచి ఒక సారి గెలిచారు.



హయగ్రీవాచారి 1916 నవంబర్ 25 న ధర్మసాగర్ గ్రామంలో జన్మించారు. తిరునగరి శ్రీనివాసా చార్యులు అండాళమ్మ ఆయన తల్లిదండ్రులు. మూడవ తరగతి వరకు ధర్మసాగర్ లోని వీధి బడిలో చదివారు. కాంతంరాజు, రావుల నరసింహరెడ్డి వద్ద పెద్దబాలశిక్ష చదివారు. ఆ తరువాత వారి కుటుంబం హన్మకొండ పట్టణంలో స్థిరపడింది. ఆ రోజుల్లో హైదరాబాద్ సంస్థానంలో ప్రతి జిల్లా కేంద్రంలో ఒక ఉన్నత పాఠశాల ఉండేది. ఉన్నత పాఠశాలల్లో చదివే రోజుల్లోనే హయగ్రీవాచారిపై జాతీయోద్యమ ప్రభావం తీవ్రంగా పడింది. 1932లో నిర్వహించిన కాకతీయ ఉత్సవాలు ఆనాటి యువకులను ఉత్సాహ పరిచాయి. ఎంతో మందిలో ఉత్తేజాన్ని నింపాయి. ఆ ఉత్సవాల నిర్వహణలో పర్సా రంగారావు, ఉదయ రాజుశిషగిరిరావు, ఆవంచ వెంకట్రావు, మాదిరాజు రామ కోటేశ్వర రావు, కాళోజీ రామేశ్వర రావులతో పాటు విద్యార్థి సేవాదళ బాధ్యునిగా హయగ్రీవాచారి పని చేశారు. 1935లో హయగ్రీవారి మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులై ఇంటర్ లో ప్రవేశించారు. హైదరాబాద్ చేరి చదువు మధ్యలోనే ఆపేశారు. ఆ తర్వాత ఆయన పూర్తి జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేశారు.

వరంగల్లు అయ్యగారుగా ఆయన సుపరిచితులు. నిజాం వ్యతిరేక పోరాటం లో ప్రముఖ పాత్ర ఆయనది. స్వాతంత్రోద్యమంలో వరంగల్ నుంచి ఎదిగిన తొలితరం కాంగ్రెస్ నాయకుల్లో ఆయనొకరు. రాజకీయ సామాజిక రంగాల్లో ప్రత్యేకించి కాంగ్రెస్ పార్టీ వ్యవహా రాల్లో ఆయన తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నాయకుడిగా గుర్తింపు పొందారు. నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా స్వామి రామానందతీర్థ నాయ కత్వంలో పోరాటం సాగించిన కొద్దిమంది నాయకులలో ఆయన ఒకరు. ఆయనే తిరునగరి హయ గ్రీవాచారి. హైదరాబాద్ హిందీ ప్రచార సభ అధ్యక్షుడిగా, హిందీ ప్రతిష్టాన్ వ్యవస్థాపకులుగా హిందీ భాషకు ఆయన చేసిన సేవ ఎంతో గొప్పది. వరంగల్ పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించ డానికి హయగ్రీవాచా రి ఎంతో శ్రమించారు. ఆయన కృషి ఫలితం గానే వరంగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ వశమైంది. వయోజన ఓటింగ్ పద్ధతపై ఎన్నికైన వరంగల్ పురపాలక సంఘ తొలి అధ్యక్షుడిగా హయగ్రీవాచారి ఎన్నికయ్యారు. స్వాతంత్ర్యానంతరం ఆయన చేపట్టిన తొలిపదవిగా, వరంగల్ పురపాలక సంఘం తొలి అధ్యకుడిగా పని చేశారు.

హయగ్రీవాచారి అవిభాజ్య వరంగల్ జిల్లా నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, నలుగురు సీఎంల మంత్రివర్గంలో సభ్యుడిగా పనిచేశారు. 1972 నుంచి ఆయన మంత్రిగా పనిచేశారు. పీవీ నర్సింహారావు, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, టంగుటూరు అంజయ్య, భవనం వెంకట్రామిరెడ్డి మంత్రి వర్గాలలో ఆయన పనిచేశారు. ఆయన నిర్వహించిన పదవులను సమర్థవంతంగా చేశారనే పేరును సంపాదించు కున్నారు. పంచాయతీరాజ్, సాంకేతిక విద్య మొదలైన శాఖలను ఆయన నిర్వహించిన కాలంలో ఆయా శాఖలను సమర్థ వంతంగా నిర్వహించారని ఆయన పేరు తెచ్చుకున్నారు. 1962 శాసనసభ ఎన్నికలలో ధర్మసాగర్ నియోజకవర్గం నుండి, 1972 శాసనసభ ఎన్నికలలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి, 1978 శాసనసభ ఎన్నికలలో హనమ కొండ నియోజకవర్గం నుండి శాసనసభ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నిక య్యారు. మర్రి చెన్నారెడ్డి మంత్రివర్గంలో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖామంత్రిగా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా వ్యవహరించారు. ఆంధ్ర ప్రదేశ్ స్వాతంత్ర్య సమరయోధుల సంఘానికి అధ్యక్షుడిగా కూడా ఇతడు కొంతకాలం ఉన్నారు.1950-52లో వరంగల్ జిల్లా పారిశ్రామిక సలహా మండలి సభ్యులుగా జిల్లాలో పరిశ్రమల స్థాపనకు కృషి చేశారు.సహకార ఉద్యమ వ్యాప్తి లోనూ, బలహీన వర్గాల పురోగతి లోనూ అయ్యగారి అసాధారణమైందని చెపుతుంటారు. హయగ్రీవా చారిని "అయ్యగారు" అని ముద్దుగా పిలుచు కునేవారు. ఆయన చేపట్టిన అనేక పదవుల ద్వారా అందివచ్చిన అవకాశాన్ని ఆయన సద్వినియోగం చేసుకున్నారు. వరంగల్ పురపాలక సంఘం ప్రధమ చైర్మన్‌గా, మంత్రిగా పని చేస్తూ విభిన్న వర్గాల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ పలు నిర్ణయాలు తీసుకోవడంలో ఆయనను ప్రత్యేక పాత్ర పోషించారని ఆయన అభిమాన కాంగ్రెస్ నాయకులు హయగ్రీవాచారి చేసిన సేవల్ని ఎల్లపుడూ గుర్తుచేసు కుంటారు. వరంగల్ జిల్లాలో వివిధ స్థాయిలో వివిధ అంశాలపై మహాసభలు నిర్వహించడంలో ఆయన పాత్ర కృషి చెప్పుకోదగింది. వరంగల్ పట్టణానికి పోచంపాడు నీళ్లు తీసుకువచ్చి వరంగల్, హన్మకొండ, కాజీపేట పట్టణాలలో మంచినీటి కొరత తీర్చటంలో హయగ్రీవాచారి ఎంతో కృషి చేశారని ఆయనకు పేరుంది. వరంగల్ జిల్లా బోర్డు వైస్ చైర్మనగా హయగ్రీవాచారి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తు చేసుకుంటారు.హయగ్రీవాచారి 1991, డిసెంబర్ 5వ తేదీన పీపుల్స్ వార్ గ్రూపు నక్సలైట్లచే హనుమకొండ లోని స్వంత ఇంటిలో హత మార్చ బడ్డారు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

-ఎడిటర్

# ఐకమత్యమే మహా బలం



ఆగస్టు 15 అలాగని అనగానే అందరిలో దేశం పట్ల ఉన్న ప్రేమ రెట్టించిన ఉత్సాహంతో ఉప్పొంగి పోతుంది. ఇక చిన్న పిల్లల సంగతి చెప్పాల్సిన పని లేదు. ముందు రోజు నుంచి తమ పాఠశాల, తరగతి గదిలో రంగురంగుల కాగితాలను వివిధ ఆకారాలలో కత్తిరించి, ఒక పొడవాటి దారంపై బంక తో వాటిని అతికించి, పాఠశాల చుట్టూ ,తరగతి గదిలో అలంకరణ చేస్తుంటే దేవాలయంలో పూజారి దేవుడి విగ్రహానికి అలంకరణ చేసినంత శ్రద్ధగా ఉంటుందా దృశ్యం. జగన్నాధపురం పాఠశాలలోని పిల్లలు అందరూ కలిసి ముందు రోజు పాఠశాలను శుభ్రం చేసి ,ముందువైపు జెండా స్తంభం చుట్టూ అలికి ,ముగ్గులు వేసి వివిధ రంగవల్లులు వేసి, రంగులు అద్ది ,రేపటి రోజు వేసుకోవలసిన బట్టల గురించి మాట్లాడుకుంటూ అలాగే జెండాలు కొన్ని వాటిని ఎలా పట్టుకోవాలో చిన్న కట్టె పుల్లలతో ప్రాక్టీసు చేస్తూ వాళ్ల సంతోషాన్ని కళ్ళలో కనపడేలా దేశం పై ఉన్న ప్రేమను కల్లాకపటం లేని పసివాళ్లు ఆ పసివాళ్లు చూపిస్తుంటే ఊరిలోని అందరి హృదయాలు ఆనందంతో పొంగి పోతున్నాయి.ముందురోజు సాయంత్రం మాస్టారు అందరిని కూర్చోపెట్టుకొని రేపు పాఠశాలలో చేయవలసిన కార్యక్రమాన్ని ముందుగానే ఒక వరుసలో రాసి ,దానిని ఎలా అమలు చేసుకోవాలి అని అందరికీ వివరించారు .ముఖ్యంగా జెండా ఆవిష్కరించ వలసిన విధానాన్ని ,అప్పుడు పాటించాల్సిన నియమాలు ,చక్కగా అందరికీ వివరించారు .జాతీయ గీతంతో ఆరోజు కార్యక్రమాలను ముగించి అందరినీ రేపటికి సిద్ధం చేస్తూ బడి గంటకు అనుమతించారు .పిల్లలు అందరూ ఆనందంతో చిట్టి చిట్టి పుస్తకాలతో ఇంటికి పరుగులు తీస్తూ రేపటి జండా ఆవిష్కరణ గురించి అమ్మానాన్నలకు ఎలా చెప్పాలో అని మాట్లాడుకుంటూ ఇంటికి పయనమయ్యారు. మరుసటి రోజు ఉదయాన్నే తలంటు స్నానం చేసి , ఉతికిన బట్టలు కట్టుకొని, త్రివర్ణ పతాకాలు చేతపట్టుకొని అందరూ బడి వైపుకు బిరబిర నడకలతో బయలుదేరారు.రాణి, శోభ ,త్రివేణి మరికొంతమంది మాత్రం జెండాలో కట్టవలసిన పువ్వులను సేకరించి తీసుకెళ్లారు. చిత్రమేమిటంటే రాణి తెల్లటి రంగు పూలను తీసుకొస్తే ,శోభ దాదాపు కాషాయ రంగు ఉన్న పువ్వులను, అలాగే త్రివేణి ఆకుపచ్చ రంగుల పూలను ఏరికోరి ఎక్కడ దొరుకుతాయో కనుక్కొని సేకరించి మాస్టారు అందివ్వడానికి బయలుదేరారు .జెండా ఆవిష్కరణ కు ముందు సన్నాహ కార్యక్రమాలలో మాస్టారు జెండా లోకి వేయవలసిన పూలను తీసుకురావలసిందిగా పిల్లలకు చెప్పగా ,వెంటనే రాణి, శోభ, త్రివేణి పరిగెత్తుకుంటూ వారి వారి సంచిలోని పువ్వులను మాస్టారు దగ్గర ఉంచి ఎవరి పువ్వులను మాస్టారు తీసుకుంటారు? అని ఆతృతగా ఎదురుచూడసాగారు .మాస్టరు మూడు రకాల పువ్వుల నుండి కొన్ని కొన్ని గా అన్ని కలిపి జెండా లో ఉంచడం వాళ్ల ముగ్గురికీ అంత సంతృప్తిగా అనిపించలేదు. ఇది గమనించిన మాస్టారు "ఎందుకలా ఉన్నారు ?"అని ప్రశ్నించగా మేము తెచ్చిన పువ్వులలో ఎవరిది తీసుకుంటారోనని చూస్తుంటే మీరు అందరివి కలపడం నాకు కొంచెం బాధగా అనిపించింది అని చెప్పగా అందుకు మాస్టారు ఎందుకు కలిపానో జండా ఆవిష్కరణ తరువాత మీకు చెబుతాను. అని వెంటనే పిల్లలందరినీ సమావేశపరిచి జండా ఆవిష్కరణ జెండాను ఎగురవేశారు. తరువాత సభలో మాస్టారు ప్రసంగిస్తూ రాణి, త్రివేణి ,శోభ ,"మీ ముగ్గురు పూలలో నుంచి ఏ ఒక్క రకాన్ని నేనే కాదు ఏ ఒక్కరు తిరస్కరించకూడదు. కారణం అవి ఏమైనప్పటికీ ఏ రకానికి చెందిన ప్పటికీ అది జెండాలో ఉండడానికి అనర్హం కాదు .ఇక్కడ మీరందరూ సమానమన్న భావన తోనే మీరు తెచ్చిన , ఇంకా అనేక మంది విద్యార్థులు తెచ్చిన పూలను కలపడం జరిగింది .అదే ఐకమత్యంతో మనందరం వుంటేనే మన దేశానికి అభివృద్ధి సాధ్యం అవుతుంది .అలా కాక నాది ముఖ్యం అనుకుంటే ఎవరికి వారుగానే ఉండవలసి వస్తుంది .అలాంటప్పుడు మనం ప్రగతి పథాన ప్రయాణించలేము. అందుకని అందరూ కలిసి ఉండాలని మనం ప్రతిరోజు జాతీయ గీతం పడతాం, అలాగే ఏకరూప దుస్తులు ధరిస్తారు. ఇకనుంచి మీ మనసులో ఇలాంటి సంకుచిత భావనలు ఉండరాదు .అందరూ సమానం అయినప్పుడే వ్యవస్థ బాగుంటుంది .ఏమంటారు?" అనగానే సభలో పిల్లలందరూ తమ చప్పట్లతో ఆమోదాన్ని తెలియజేశారు.

**సింగంపల్లి శేష సాయి కుమార్,**
**రాజంపేట, అన్నమయ్య జిల్లా**
**8639635907**

## తదుపరి ఐటి మినిస్టర్ ఎవరు

### సోషల్ మీడియా వేదికగా చర్చ

**హైదరాబాద్,డిసెంబర్4 :** తెలంగాణకు కాబోయే ముఖ్యమంత్రి ఎవరన్న చర్చ ఇప్పుడు మొదలయ్యింది. సిఎం ఎవరన్న చర్చతో పాటు ఇది కూడా ముందుకు వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం కైవసం చేసుకున్న తర్వాత అందరూ దీని గురించే చర్చిస్తున్నారు. దీంతో పాటు మరో అంశం ఇప్పుడు సోషల్‌మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణకు ఐటీ మినిస్టర్ ఎవరు కాబోతున్నారనే దానిపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఐటీ రంగం అభివృద్ధి కోసం కేటీఆర్ చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ నెటిజన్లు పెద్ద ఎత్తున ట్వీట్లు చేస్తున్నారు. తర్వాత ముఖ్యమంత్రి ఎవరు అవుతారనేది కాదు.. కేటీఆర్‌కు సరిపోయే ఐటీ మినిస్టర్‌ను కాంగ్రెస్ తీసుకురాగలదా? అని చర్చించుకుంటున్నారు.. ' ఇప్పటివరకు మేం చూసిన బెస్ట్ ఐటీ మినిస్టర్ మీరే'.. 'తెలంగాణ బెస్ట్ ఐటీ మినిస్టర్‌ను కోల్పోయింది'. అంటూ కేటీఆర్‌ను ఉద్దేశించి కామెంట్లు పెడుతున్నారు. ఇకపై కేటీఆర్ ఐటీ మినిస్టర్ కాదని తెలిసి నా ఐటీ జాబ్‌కు రాజీనామా చేస్తున్నామని కొంతమంది ట్వీట్లు చేశారు. ఐటీ మినిస్టర్ అనే పదానికి కేటీఆర్ రోల్ మాడల్ అని.. విజినరీ నాయకత్వాన్ని మిస్సవుతున్నామని కామెంట్లు పెడుతున్నారు. హైదరాబాద్ ఇంతగా అభివృద్ధి చెందింది.. ఉద్యోగవకాశాలతో లక్షలాది మంది ఇక్కడ జీవిస్తున్నారంటే దానికి కారణం మీరేనంటూ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కేటీఆర్‌ను ట్రెండ్ సెట్టర్ అంటూ కొనియాడుతున్నారు. గతంలో ఐటిశాఖ మంత్రిగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు పనిచేశారు. ఇప్పుడు కాంగ్రెస్ కేబినేట్ రేసులో ఆయన కూడా ఉన్నారు. అయితే తాజాగా ఎన్నికైన ఎమ్మెల్యేల్లో చాలామంది విద్యావంతులు ఉన్నారు. ఇందులో ఓ మంచి సమర్థుడిని ఎంచుకుంటే మంచిదన్న అభిప్రాయం కూడా వస్తోంది.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతించిన అల్లు

**హైదరాబాద్,డిసెబర్4 :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయంపై సినీ నిర్మాత అల్లు అరవింద్ స్పందించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం సంతోషంగా ఉందన్నారు. సినీ పరిశ్రమను ఆదుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి కొత్త కాదని చెప్పుకొచ్చారు. ఇంతకు ముందున్న ప్రభుత్వాలు సినీ పరిశ్రమను ఎంతో ప్రోత్సహించాయన్నారు. ఈ ప్రభుత్వం కూడా సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తుందనుకుంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నామన్నారు. త్వరలోనే సినీ పరిశ్రమ తరపున కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలను కలుస్తామని అల్లు అరవింద్ పేర్కొన్నారు.

## విమానం కూలి ఇద్దరు పైలట్ల దుర్మరణం

**మెదక్,డిసెబర్4 :** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణం పరిధి రావెల్లి శివారులో సోమవారం ఉదయం శిక్షణ విమానం కూలిపోయింది. దుండిగల్ ఎయిర్ ఫోర్స్ కు చెందిన శిక్షణ విమానం సాంకేతిక లోపం కారణంగా ఒక్కసారిగా కూలిపోయింది. శిక్షణ విమానం కూలిన ఘటనలో ఇద్దరు మృతి చెందారు. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి శిక్షణ విమానం పూర్తిగా కాలిపోయింది. ఒకరు పైలెట్, మరొకరు ట్రైనీ పైలెట్ గా గుర్తించారు. మృతదేహాలు గుర్తు పట్టలేని స్థితిలో ఉన్నాయి. ఘటనా స్థలంలోనే వైద్యులు పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. మృతదేహాల్ని అంబులెన్స్ లో హైదరాబాద్ తరలించేందుకు ఎయిర్ ఫోర్స్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# తెలంగాణ ఫలితాలు ఓ హెచ్చరిక

### అత్మస్తుతి..అహంకారంతో పోతే మునగడం ఖాయం

### ప్రజలకు చేరువగా ఉంటేనే ఆదరణ

**అమరావతి,జూలై10 :** 25 మంది ఎంపీలను గెలిపిస్తే తాను ఢిల్లీ నుండి ప్రత్యేక హోదా సాధించు కొస్తానని జగన్‌మోహన్‌రెడ్డి పదేపదే ప్రకటించారు. కానీ ఎన్నికలై అధికారం చేపట్టిన కొద్ది రోజులకే బిజెపి సొంతంగా అధికారంలోకి వచ్చినందున ప్రత్యేక హోదాపై పోరాడి సాధించ లేమని, మెల్లగా అడుక్కుందా మంటూ జగన్ ఆదిలోనే మాట తప్పారు. అప్పటి నుండి ఇప్పటి వరకు కేంద్రంతో రాజీ, లాలూచీ తప్ప రాష్ట్రానికి రావాల్సిన ఏ హక్కుపైనా వైఎస్సార్‌సిపి ప్రభుత్వం పోరాడ లేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. కనీసం గట్టిగా నిలదీసిన సందర్భం కూడా లేదు. వ్యవసాయ చట్టాల నుండి రాష్ట్రపతి ఎన్నికల వరకు బిజెపిని బేషరతుగా బలపరుస్తూ వస్తోంది. ఈ లొంగుబాటు వైఖరితో రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. రాష్ట్రంలోని అన్ని పక్షాలను ఏకతాటి పైకి నడిపించి కేంద్రంపై పోరాడి ప్రత్యేకహోదా సాధించాల్సిన ప్రభుత్వం అందుకు చొరవ చూపాల్సిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెన్ను చూపటం రాష్ట్ర ప్రజలను ఆశాభంగానికి గురిచేసింది.ఇన్ని వైఫల్యాల్లో 2024 తర్వాత కూడా అధికారం తమదేననీ భరోసాగా తిరుగుతూ అధికార దుర్వినియోగానికి, అరాచకాలకు పాల్పడిన అధికార పార్టీ నిజాలు చెప్పివుంటే బాగుండేది. ఇప్పుడు ముఖ్యమంత్రి ఆదేశాలతో 'గడప గడపకు' కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు జగనన్న సురక్ష కూడా సాగిస్తున్నారు. వైనాట్ అంటూ సాగుతున్నారు. పలుచోట్ల వ్యతిరేకతా వస్తోంది. నవరత్నాల పేరిట అప్పులు చేసి డబ్బులు పంచుతూ ఉండటంతో ప్రజలు తమతోనే ఉంటారని మంత్రులు, శాసనసభ్యులు నమ్మారు. ఇక జగన్మోహన్‌రెడ్డి అయితే తన గ్రాఫ్‌కు తిరుగులేదని, వచ్చే ఎన్నికల్లో 175 సీట్లకు 175 సీట్లూ వచ్చినా ఆశ్చర్యపోవాల్సింది ఏమీ లేదని చెప్పుకొంటున్నారు. వైసిపి రాజకీయాలు మొత్తం... ఆత్మస్తుతి పరనింద అన్నరీతిలో ఉంది. నాలుగేళ్లలో 90శాతం హామీలు నెరవేర్చామని సిఎం జగన్ ప్రకటించుకున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఎపిని అద్భుతంగా తీర్చిదిద్దామని చెప్పుకున్నారు. మంత్రులు, ఇతరనేతలు అంతా జగన్‌ను పొగడ్తలతో ముంచెతుతున్నారు. అహో ఓహో అంటూ ఆకాశానికి ఎత్తారు. నిజానికి ఆత్మవిమర్శ చేసుకుని ఫలానా చేసాం..ఫలానా చేయలేదని చెబితే బాగుండేది. తెలంగాణలో బిఆర్‌ఎస్ ఇలా చేసే భంగపడింది. తెలంగాణ ఫలితాలు జగన్‌కు గుణపాఠం కావాలి. ప్రజలు మన జేబు సంస్థలు కావని గుర్తించాలి. అలా కాకుండా అంతా స్వర్గతుల్యం చేశామన్న రీతిలో నేతలు కూడా ప్రకటించుకుంటున్న తీరుతో ముప్పు తప్పదు. చంద్రబాబును, జనసేనను తిట్టిపోయడానికే నిత్యం సమయం కేటాయించడం వల్ల ప్రజల్లో కూడా మార్పు వస్తుంది. వైఎస్సార్‌సిపి 2019 ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. నాడు అధికారంలో ఉన్న తెలుగుదేశంపై ప్రజల్లో వ్యతిరేకత, జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్ర సందర్భంగా చేసిన వాగ్దానాలు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా కేంద్ర బిజెపి చేసిన విద్రోహంపై పోరాడతారన్న విశ్వాసం ప్రకటించడంతో విజయానికి కారణమయ్యాయి. అధికారం చేపట్టాక నవరత్నాల పేరుతో దశలవారీ ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో వైఎస్సార్‌సిపి పట్ల సానుకూల వాతావరణాన్ని సృష్టించాయి. అయితే అభివృద్ధి పక్కకుపోయింది. కనీసం రోడ్ల గుంతలు కూడా పూడ్చలేని దుస్థితి ఏర్పడింది. అమరావతి రాజధానిని అటకెక్కించారు. మూడు రాజధానుల విన్యాసాలు సాగాయి. అలాగే నాలుగేళ్లుగా రాజధాని లేని రాష్ట్రంగా అప్రతిష్ట మూటగట్టుకున్నారు. అమరావతిని అటకెక్కించారు. మూడు రాజధానులంటూ ప్రజలనుముప్పు తిప్పలు పెడుతున్నారు. ఏదిరాజధానో కాదో చెప్పడం లేదు. కనీసం తాను కోరుకున్న విశాఖనయినా రాజధాని చేసివున్నా బాగుండేదని ప్రజల్లో అభిప్రాయం వచ్చింది. నాలుగేళ్లయినా పోలవరం అతీగతీ లేదు. అది ఎప్పటిక పూర్తి చేస్తారో చెప్పకుండా దానికి చంద్రబాబే కారణమన్నరీతిలో విమర్శలు చేయడం ద్వారా తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవాలను కుంటున్నారు. ఇకపోతే క్రమంగా సంక్షేమ పథకాలపై వివిధ రూపాల్లో కోత, ఉద్యోగ, ఉపాధ్యాయులు, మధ్యతరగతి ప్రజలకిచ్చిన పిఆర్‌సి, సిపిఎస్ వంటి వాగ్దానాలు అమలు చేయకపోవడంతో ఆయా తరగతుల్లో ఆందోళన మొదలయ్యింది.

prajamantalau daily pages (05-12)_times of varha main (13-2).qxd 12/5/2023 7:12 AM Page 4



## గాంధీ మెట్రో వద్ద గుర్తు తెలియని డెడ్ బాడీ



**సికింద్రాబాద్ డిసెంబర్ 04 (ప్రజామంటలు):** చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ మెట్రో స్టేషన్ సమీపంలో ఓ గుర్తు తెలియని డెడ్ బాడీ లభ్యమైంది. సబ్ ఇన్ స్పెక్టర్ పి.కిషోర్ కథనం ప్రకారం..గాంధీ మెట్రో స్టేషన్ కింద దాదాపు 45 నుంచి 50 ఏండ్ల వయస్సు కలిగిన ఓ గుర్తు తెలియని డెడ్ బాడీ పడి ఉందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు మెట్రో స్టేషన్ వద్దకు వచ్చి, పరిశీలించగా, డెడ్ బాడీ వద్ద ఎలాంటి వివరాలు లభించలేదు. దాంతో డెడ్ బాడీని గాంధీ మార్చురీ కి తరలించి, భద్రపరిచారు. ఫొటోలోని వ్యక్తిని గుర్తు పట్టిన వారు తమను సంప్రదించాలని ఎస్.ఐ. విజ్ఞప్తి చేశారు.

## శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంకు రూ. 25,116 విరాళం



**కొడిమ్యాల డిసెంబర్ 04 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో పునః నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు కొడిమ్యాల మండల కేంద్రనికి చెందిన నాంపెల్లి శ్రీను కూతురు మనీష కుమారుడు శివ మాతృశ్రీ రాజేశ్వరి ల కుటుంబం ఆలయ నిర్మాణానికి "శాశ్వత చందా దారులు" గా 25,116 అయిదు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేసి మంగళ శాసనములతో ఆశీర్వదించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతల కుటుంబానికి గ్రామస్తుల తరఫున నిర్మాణ కమిటీ తరఫున భక్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పొన్నం గెలుపుతో సిపిఐ కార్యకర్తల ఆనందం



**ఎల్కతుర్తి నవంబర్ 04 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం లోని బస్టాండ్ కూడలి వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పొన్నం ప్రభాకర్ గౌడ్ గెలుపు సందర్భంగా కేక్ కట్ చేసిన ఊట్కూరి రాములు సిపిఐ మండల కార్యదర్శి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కర్రె బిక్షపతి సిపిఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.... ఈ మండలంలోని అభివృద్ధి చెయ్యాలని రైతులకు మరియు విద్య వైద్యం ముందంజలో ఉండాలని అదేవిధంగా ఈ మండలంలో ఆర్టీసీ బస్టాండ్ పక్కన వ్యాపార కేంద్రాలకు కాంప్లెక్స్ కట్టేయాలని అభివృద్ధిలో ఈ మండలాన్ని ముందంజలో ఉంచాలని ఆరు గ్యారెంటీ లతోపాటు అనేక సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు ఇండ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కర్రె లక్ష్మణ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిపిఐ జిల్లా సమితి సభ్యులు మర్రి శ్రీనివాస్, కామర వెంకటరమణ, మర్రిపల్లి తిరుమల, పి. అశోక్ రావు, గడ్డం లలిత, జూపాక యాకూబ్, తంగిళ్ళ రాములు, మేకల విజయ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునః ప్రతిష్టాపన .. గోడపత్రిక ఆవిష్కరణ



**కొడిమ్యాల డిసెంబర్ 04 (ప్రజామంటలు):** సమస్త భక్తులకు, ప్రజాప్రతినిధులకు,పత్రిక విలేకరులకు తెలియజేయునది ఏమనగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునః ప్రతిష్టాపన మహోత్సవము కార్యక్రమం డిసెంబర్ 13 నుండి 17 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి సిద్ధంగా ఆలయాన్ని తయారు చేయడం జరుగుతుంది. కావున భక్త జనులందరూ దాతలు ఇట్టి ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని మీ బంధుమిత్రులను కూడా కార్యక్రమంలో పాల్గొనింపజేయాల్సిందిగా కోరుచున్నాము. కొడి మ్యాల ఆత్మీయులు, దాతలు, భక్తుల సమక్షంలో కరపత్రము, గోడపత్రిక ప్రారంభించడం జరిగింది. పూర్తి వివరాలు వాటిలో కలవు. కావున ప్రతి ఒక్కరూ సహకరించి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆలయ నిర్మాణ కమిటీ కోరుచున్నాము.

# ఈటెల కొంప ముంచిన యూట్యూబ్ ఛానల్స్

### పెయిడ్ ఆర్టిస్టులతో కొత్త స్క్రిప్ట్ లు చేయించి సంబర పడటంతో భారీ నష్టానికి దారి తీసింది




**జమ్మికుంట (ప్రజామంటలు):** ఈటెల క్రేజీ ని చూస్తే కొందరికి తడిసి పోవాల్సిందే భయ్యా... ఎవడ్రా ఈటెల క్రేజ్ తగ్గింది అన్నది... ఈటెల మా దేవుడు... ఈటెల ఎంట్రీ ఇవ్వడంతో సీఎం సీఎం అంటూ హోరెత్తించిన జనాలు... ఈటెల ర్యాలీ చూస్తే కొందరికి తడిసి పోవాల్సిందే భయ్యా... మా దళితుల పాలిట దేవుడు ఈటెల... కెసిఆర్ ఇలాకలో ఈటెల ఎంట్రీ చూస్తే కెసిఆర్ కు తడిసిపోవాల్సిందే... ఈటెల ర్యాలీ చూస్తే నిద్రలో సైతం ఉలిక్కి పడాల్సిందే భయ్యా... ఈ విధమైన టైటిల్ పెడుతూ వీడియోలు పెడుతూ వాటిని చూస్తూ మురుస్తూ కొన్ని పెయిడ్ యూట్యూబ్ చానల్స్ తోటి స్క్రిప్టులు చేయిస్తూ వాటిని ఈటెల రాజేందర్ కు చూపిస్తూ మీరు రెండు దిక్కుల గెలుస్తారు అన్న మీకు ప్రజల్లో చాలా క్రేజ్ ఉందన్న అంటూ డబ్బులు దండుకుంటూ మొత్తానికి ఈటెల రాజేందర్ కొంపముంచిన పరిస్థితి ఆ యూట్యూబ్ ఛానల్స్ కి దక్కుతుంది అనడంలో అతిశయోక్తి లేదని కొందరు రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. వాస్తవానికి ఈటెల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గం లో ఇక్కడే ఉండి ఎలక్షన్ క్యాంపెయిన్ చేసినట్లయితే రిజల్ట్ మరోలా ఉండేదేమో, అలా కాకుండా తనను తాను ఎక్కువగా ఊహించుకుంటూ బిజెపి బీసీ సీఎం నేనే అంటూ హెలిక్యాప్టర్లో తిరుగుతూ ప్రచారం చేస్తూ నియోజక వర్గాన్ని గాలికి వదిలి వేయడంతో హుజురాబాద్ ప్రజలు ఆలోచన చేసి ఆపద సమయంలో గెలిపించిన ఈటెల రాజేందర్, ఇప్పుడు మా ప్రజల్ని వదిలి గజ్వేల్ కు పోవడం కరెక్ట్ కాదు అనేటువంటి కోపం తోటి తగిన గుణపాఠం చెప్పాలని అనుకొని దానిని ఓటు రూపంలో సమాధానం ఇవ్వడం జరిగిందని రాజకీయ విశ్లేషకుల అభిప్రా యం. ఆపద సమయంలో గెలిపిస్తే గత రెండు సంవత్సరాల్లో నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని మా ఊరికి సైతం ఇప్పటివరకు రాలేదని ఈసారి ఆయనకు తగిన గుణపాఠం చెబుతామని ప్రజలు నిర్ణయించుకున్నారు. అయితే ప్రజల్లో ఉన్న ఈ వ్యతిరేకతను తను పెట్టుకున్న పెయిడ్ యూట్యూబ్ ఛానల్స్ చెప్పకుండా వీరుడు, శూరుడు, ధీరుడు, అంటూ పొగడ్తలతో ముంచి మొత్తానికి ఓటమి పాలు కావడంలో ఆ యూట్యూబ్ ఛానల్స్ ప్రధాన పాత్ర పోషించినాయని విశ్లేషకుల అభిప్రాయం. ఇప్పటికైనా వాస్తవికతను గుర్తించి ప్రజలకు దగ్గరగా ఉంటూ, ప్రజల మన్ననలు పొందాలని లేనట్లయితే 20 ఏళ్ల రాజకీయ జీవితానికి తెరవేసే పరిస్థితి కూడా ఏర్పడుతుందని ఈ పరిస్థితిని చూస్తే మనకు అర్థమవుతుంది. ఆత్మగౌరవం, ధర్మం వంటి నినాదాలు ఎప్పటికీ పనిచేయవని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని నాయకులు గమనిస్తే మంచిది లేకపోతే రెంటికి చెడ్డ రేవడిలా పరిస్థితి ఎదురవుతుంది.

## కూనంనేని సాంబశివరావు, పొన్నం ప్రభాకర్‌లు గెలిచిన సందర్భంగా కేక్ కట్ చేసిన సిపిఐ నేతలు

### కాంగ్రెస్, సిపిఐ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్



**హుస్నాబాద్ డిసెంబర్ 04 (ప్రజామంటలు):** తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొత్తగూడెం నియోజకవర్గం అభ్యర్థి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గెలుపు సందర్భంగా సోమవారం నాడు హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ ఆద్వర్యంలో సిపిఐ నాయకులు కార్యకర్తల సమక్షంలో కెక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గడిపె మల్లేశ్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.... సిపిఐ కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను గెలిచేందుకు నిర్విరామంగా కృషి చేస్తారని సిపిఐ,కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించిన కొత్తగూడెం, హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజలకు గడిపె మల్లేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కొయడ కొమురయ్య, అయిలేని సంజీవరెడ్డి, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజు కుమార్, సిపిఐ సీనియర్ నాయకులు అయిలేని మల్లారెడ్డి, పోదిల కుమారస్వామి, ఎండి అక్బర్, పూదరి రఘుపతి, పోదిల కనకస్వామి, ఇజ్జగిరి కిష్టయ్య, గుగ్గిల్ల మల్లేశం, పిట్టల ప్రసాద్, కాల్వల ఎల్లయ్య, ఇంద్రాల మల్లయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకురాల్లు నేలవేణి స్వప్న, పొన్నాల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## 7న కొత్తకొండ వీరభద్రుడి ఆలయంలో టెండర్లు

### షాపుల టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన



**భీమదేవరపల్లి డిసెంబర్ 04 (ప్రజామంటలు):** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో డిసెంబర్ 7 గురువారం రోజున టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఈవో కిషన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనేవారు దరావత్ గా కొబ్బరికాయలు, పూజా సామాగ్రి వారు, గుమ్మడి కాయలు, కోర మీసాలు అమ్ముకునేవారు రూ.1,50,000, ప్యాలాలు, పుట్నాలు అమ్ముకునేవారు, వంట పాత్రలు, టెంట్ సామాగ్రి వారు రూ.10,000, తలనీలాల సేకరణ రూ. 5000, పార్కింగ్ వారు, ఎండు కొబ్బరి ముక్కలు, బియ్యం, బట్టలు, కండువాలు, చీరల సేకరణ వారు రూ. 30,000, కొబ్బరి ముక్కల సేకరణ రూ.50,000 ఈవో వీరభద్ర స్వామి దేవస్థానం, కొత్తకొండ గుర్తింపు పొందిన జాతీయ బ్యాంకు నుండి చెల్లుబాటు అయ్యే విధంగా వేలంపాటకు గంట ముందుగా చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చునని తెలిపారు.

## కాంగ్రెస్ విజయం పట్ల ఐఎన్టీయూసీ నేతల హర్షం



**సికింద్రాబాద్ డిసెంబర్ 04 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సాధించిన అద్భుత విజయాన్ని పురస్కరించుకొని సోమవారం పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐఎన్టీయూసీ) సెంట్రల్ యూనియన్ ఆఫీస్ లో యూనియన్ నాయకులు స్వీట్లు పంచి విజయోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొందుగుల వెంకటేశ్వర రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యాంసుందర్ లను శాలువా, పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ శ్రీనివాసరావు ను కలిసి స్వీట్లు అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య ఉద్యోగులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. జీవో 317 , 142 జీవోల విషయంలో ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవింద్ రెడ్డి మొగరాల శ్రీనివాస్, భాస్కర్, అనిల్, నర్సిరెడ్డి, నిరంజన్ తిరుపతి, జోసెఫ్, సంతోష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఇది తెలంగాణ ప్రజా విజయం



**సికింద్రాబాద్ డిసెంబర్ 04 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల సర్వాత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఈసందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకులు, ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్ ములుగు ఎమ్మెల్యేగా మరోసారి గెలిచిన సీతక్కను కలసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం సంతోషదాయకమని, ఇప్పుడు ఇక ప్రజారంజక పాలన సాగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## పీవీ స్వగ్రామంలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**భీమదేవరపల్లి డిసెంబర్ 04 (ప్రజామంటలు):** పీవీ స్వగ్రామము వంగరలో కాంగ్రెస్ రాష్ట్రంలో జయకేతనం ఎగరవేయడంతో కాంగ్రెస్ నాయకులు ఆనందోత్సవాల మధ్య సంబరాలు చేసుకున్నారు. పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలవడంతో పొన్నం ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 ఏళ్ల తర్వాత ప్రజాస్వామ్యంలో ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. అంతేగాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు టిఆర్ఎస్ ను తిరస్కరించి, కాంగ్రెస్ కు పట్టం కట్టడం శుభ పరిణామం అని అన్నారు. ప్రజలు ఆరు గ్యారెంటీలను విశ్వసించడంతోపాటు, రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు సమన్యాయం జరుగుతుందని విశ్వసించడం వల్లనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ గ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్, చిట్టి సతీష్ రెడ్డి, చెప్యాల తిరుపతి రెడ్డి, శ్రీరామోజు మొండయ్య, గజ్జల సంజీవ్, చెప్యాల గోపాల్ రెడ్డి, కాల్వ సంపత్, రఘునాయకుల బుచ్చిరెడ్డి, కుమార్ నాబార్డ్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను కలిసిన ఎంఎల్‌ఏ కౌశిక్ రెడ్డి






**జమ్మికుంట డిసెంబర్ 04 (ప్రజామంటలు):** హుజురాబాద్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నూతనంగా గెలుపొందిన సందర్భంగా సోమవారం ఎర్రవల్లిలోనే మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే సర్టిఫికెట్ చూపించడం జరిగింది. ఈ సందర్భంగా కేసీఆర్ గారు కౌశిక్ రెడ్డిని ఉద్దేశిస్తూ నియోజకవర్గంలోని ప్రజలకు సేవ చేసి 24 గంటలు అందుబాటులో ఉండి వాళ్ల కష్టసుఖాల్లో పాలుపంచుకొని మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని దీవించడం జరిగింది. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వెంట భార్య శాలిని రెడ్డి, కూతురు ఉన్నారు.

## దళితుల రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం

# ఎస్సీ సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలి

### డి.హెచ్.పి.ఎస్.




**ఎల్కతుర్తి డిసెంబర్ 04 (ప్రజామంటలు):** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు పూర్తి చేసుకున్నది. కానీ అట్టడుగు వర్గాలైన దళితులు గిరిజనులు మహిళలు మైనార్టీ వెనకబడిన తరగతుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు వారి దరి చేరలేదు అని జాతీయ దళిత సమ్మిట్ పిలుపు తెలంగాణా ప్రతినిధులు హాజరైనారు దళిత హక్కుల పోరాట సమితి (డి.హెచ్.పి.ఎస్.) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్.డి.ఏ. ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రాజ్యాంగ హక్కుల పైన దాడి ని తీవ్రతరం చేసింది రాజ్యాంగానికి గుండెకాయ లాంటి ప్రజాస్వామ్యం సామ్యవాదం అనే పదాలను రాజ్యాంగ ప్రవేశిక నుండి తొలగించారు పౌరుల ప్రజాతంత్ర హక్కులపై ఉక్కు పాదం మోపుతుంది రిజర్వేషన్లు సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నదిభారత రాజ్యాంగ స్థానంలో మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్నది. జనాభా దామాషా ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ లో నిధులు కేటాయించి వారి అభివృద్ధికి ఖర్చు పెట్టే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నది. ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేయడం లేదు విస్తారంగా ఉపాధిని కల్పిస్తున్న ప్రైవేట్ రంగంలో రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు అమలు చేయడం లేదు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం లేదు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల అడ్మిషన్లలో విద్యా హక్కు చట్టం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయడం లేదు ప్రైవేటు విద్యాసంస్థలు ఆసుపత్రులలో విచ్చలవిడిగా వసూలు చేస్తున్న ఫీజుల నియంత్రణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు ఫలితంగా పేదలు నాణ్యమైన విద్య, వైద్యానికి దూరం అవుతున్నారు నిత్యవసర సరుకులైన బియ్యం పప్పు ఆయిల్ ఉల్లిగడ్డలు కూరగాయలు గ్యాస్ బండ పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి వీటిని నియంత్రణ చేయడానికి పాలకులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు తెల్ల రేషన్ కార్డులు ఎత్తివేసి ప్రజా పంపిణీ వ్యవస్థను తీసివేయాలని కుట్ర పన్నుతున్నారు. అభివృద్ధి పేరుతో అసైన్డ్ భూములను కిరాతకంగా లాక్కుంటున్నారు అసైన్మెంట్ చట్టానికి తూట్లు పొడుస్తున్నారు ఎస్సీ ఎస్టీల భూముల అభివృద్ధి తో పాటుగా 100 రోజుల పని కల్పన కోసం వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర పన్నుతున్నారు ప్రభుత్వ రంగ సంస్థలను నీరు కారుస్తున్నారు. దళిత గిరిజన మహిళల పైన దాడులు హత్యలు అత్యాచారాలు విపరీతంగా పెరిగాయి. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలపై అగ్రకుల పెత్తందారుల దాడులు బహిరంగ హత్యలు పెరుగుతున్నాయి. వీటిని నియంత్రణ చేయడానికి పాలకులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు పైగా బాధితులకు రక్షణగా నిలవాల్సిన ప్రభుత్వ యంత్రాంగం దాడులకు తెగబడుతున్న వారికి అండగా ఉంటుంది అంటరానితనం కులవివక్షను పెంచి పోషిస్తున్నారు. పోరాడి సాధించుకున్న ఎస్సీ ఎస్టీ జాతీయ రాష్ట్ర కమిషన్ పాలకుల చేతిలో కీలుబొమ్మలుగా మారాయని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏ. రాజ్ కుమార్, బి. లక్ష్మీపతి, కే. సహదేవ్, డి. రాములు, వేల్పుల శ్రీనివాస్ రూపేష్, భరత్, సుదర్శన్, లక్ష్మి, భద్రయ్య, నిమ్మల మనోహర్, మద్దిల దినేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (05-12)_times of varha main (13-2).qxd 12/5/2023 7:12 AM Page 5



# నా ప్రాణం ఉన్నంతవరకు కెసిఆర్‌తోనే ఉంటా..

## రేవంత్ రెడ్డి ఫోటో తో ఫేక్ న్యూస్ వైరల్

## నాపై నమ్మకంతో ఆశీర్వదించిన ప్రజలకు కృతజ్ఞతలు

## హుజురాబాద్ అభివృద్ధి కోసమే కృషి చేస్తా

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట డిసెంబర్ 04 (ప్రజామంటలు):** నా గొంతులో ప్రాణం ఉన్నంతవరకు కేసీఆర్ తోనే ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం హుజూరాబాద్ లోని సిటీ సెంట్రల్ పంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి హుజురాబాద్ టికెట్ ఇవ్వడంతోపాటు గత కొంతకాలంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన కేసీఆర్ కే మద్దతు ఉంటుందని అన్నారు. సోమవారం ఉదయం నుండి రెడ్డి నేను 2018 లో దిగిన ఫోటోని సోషల్ మీడియాలో పెట్టి హుజురాబాద్ లో గెలువగానే కాంగ్రెస్ లో కలవడానికి వెళ్లాడని ఫేక్ న్యూస్ పెట్టేవారికి కొంచం అన్న మానవతా విలువలు ఉండాలని వారిపై ధ్వజం ఎత్తారు. హుజురాబాద్ గడ్డ మీద అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తనపై అభిమానం చూపించి ఓటు వేసిన గెలిపించిన ప్రతి ఒక్కరికి సలాం చేస్తున్న అన్నారు. హుజురాబాద్ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు.హుజురాబాద్ అభివృద్ధి కోసమే తాను పాటుపడతానని, ప్రజలకు ఎన్నికలు సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేరుస్తానని అన్నారు. ప్రభుత్వం ఏది ఉన్నప్పటికీ హుజురాబాద్ కు కావలసినవన్నీ కొట్లాడి మరి సాధించుకుంటానని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏవైతే సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలకు అమలు చేసిందో వాటిని తూచా తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలన్నారు. సంక్షేమ పథకాల అమలుతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలతోపాటు మేనిఫెస్టోను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతూ హుజురాబాద్ ప్రజల అభిమానాన్ని గెలుచుకుంటానని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే సతీమణి శాలిని రెడ్డి, కూతురు శ్రీనిక రెడ్డి మాట్లాడుతూ.... తమపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. హుజురాబాద్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే తో పాటు తాము కూడా కష్టపడతామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సతీమణి శాలిని రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక- శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల- శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా జెడ్పీ చైర్మన్ గుండె పోటుతో మృతి..



**హైదరాబాద్ డిసెంబర్ 04 (ప్రజా మంటలు) :** జనగామ జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి గుండెపోటు రావడంతో హన్మకొండ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి.. బిఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్, పాగాల సంపత్ రెడ్డి గుండెపోటుతో హఠాన్మరణం చెందడం పట్ల బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ సీఎం కేసీఆర్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో తొలినాళ్ల నుంచి తన వెంట నడిచిన యువ నేత సంపత్ రెడ్డి మరణం బాధాకరమని కేసీఆర్ అన్నారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. శోకంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

# ఢిల్లీలో దళిత హక్కుల పోరాట సమితి కొరకై అధ్యక్షులు నిమ్మల మనోహర్



**ఎల్కతుర్తి డిసెంబర్ 04 (ప్రజామంటలు):** సిపిఐ జాతీయ కార్యాలయంలో న్యూఢిల్లీ అజయ్ భవన్ లో సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా తో హనుమకొండ జిల్లా దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షులు నిమ్మల మనోహర్ మాట్లాడుతూ దళితుల హక్కులకై సాధన కోసం పోరాడుతున్న దళితులను ఆదుకోవాలని కోరారు.

# బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తాం

## జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్



**చిగురుమామిడి డిసెంబర్ 04 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన పత్రిక సమావేశంలో స్థానిక జెడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ మాట్లాడుతూ శాసన సభ్యులు పొన్నం ప్రభాకర్ విజయం హుస్నాబాద్ నియోజక వర్గంలోని సబ్బండ కులాల విజయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించిన హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అన్ని మండలాల కంటే అత్యధిక మెజార్టీ ఇచ్చిన చిగురుమామిడి మండల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసే ప్రభుత్వమని అన్నారు. శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ సామాన్య ప్రజలకు సైతం అందుబాటులో ఉంటారని, ప్రజల సమస్యలను పరిష్కరించుటలో ముందుంటారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా, నిజాయితీగా అమలు చేస్తామన్నారు. సమస్యల పట్ల అవగాహన, అభివృద్ధి పట్ల ఆలోచన కలిగి శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ హాయంలో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా పనిచేస్తామన్నారు. ఈ పత్రికా సమావేశంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు పోలు స్వప్న, బిసి సెల్ మండల అధ్యక్షుడు పొన్నం సంపత్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు షాబొద్దీన్, గ్రామశాఖ అధ్యక్షుడు వంగ కనుకయ్య, నాయకులు పూల లచ్చిరెడ్డి, పోటు మల్లారెడ్డి, బెజ్జంకి అంజయ్య, జిల్లెల్ల భగవాన్ ప్రసాద్, అనువోజు బాలకృష్ణ చారి, సాంబారి బాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు గట్టు ప్రశాంత్, జిల్లెల్ల రమేష్ తదితరులున్నారు.





బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు సోమవారం గజ్వేల్ నియోజకవర్గం ఎర్రవెల్లి లోని తన నివాసంలో పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు కేసీఆర్ ను కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. వారికి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు పలువురు మాజీ మంత్రులు ఇతర నేతలు ఉన్నారు.



ఎన్నికల్లో గెలిచిన సందర్భంగా, భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్.

# సిఎం ను కలిసిన ఎమ్మెల్యే సంజయ్



**హైదరాబాద్ డిసెంబర్ 04 (ప్రజా మంటలు) :** బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు గజ్వేల్ నియోజకవర్గం ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో, మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్. ఈ సందర్భంగా 2వ సారి జగిత్యాల ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా డా. మాకునూరి సంజయ్ కు కేసీఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బోధన్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు వద్ద ఉద్రిక్తత

నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా బోధన్‌లో సోమవారం రాత్రి బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. బోధన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఫర్నిచర్ తరలింపు విషయమై గొడవ జరగ్గా.. పోలీసులు అక్కడకు చేరుకొని లాఠీచార్జి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు రాత్రి వేళ ఫర్నిచర్‌ను తరలించేందుకు ప్రయత్నించగా మున్సిపల్ మాజీ చైర్మన్ గౌసుద్దీన్, కాంగ్రెస్ నేతలు పాషా మొయనుద్దీన్, శరత్‌రెడ్డి, షరీఫుద్దీన్ అక్కడికి చేరుకుని అడ్డుకున్నారు. ప్రభుత్వ ఆస్తులైన ఏసీ, ఫర్నిచర్, ఫ్యాన్‌లు ఎందుకు తరలిస్తున్నారని బీఆర్ఎస్ నేతలతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకోగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు లాఠీచార్జి చేయాల్సి వచ్చింది. అనంతరం ఇరు పార్టీల వారిని అదుపులోకి తీసుకొని పోలీసస్టేషన్‌కు తరలించారు. అయితే గొడవ జరగుతుండగానే బోధన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిందరవందరగా మారిన ఫర్నిచర్ మధ్య కండోమ్ ప్యాకెట్లు బయటపడటం చర్చకు దారితీసింది.

# పొన్నం గెలుపు, కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు



**ఎల్కతుర్తి డిసెంబర్ 04 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యూత్ నాయకులు మండల నాయకులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గెలవడం మాకు ఎంతో ఆనందకరంగా ఉందని కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలు పట్టుకొని బస్టాండ్ కూడలి వద్ద దాదాపు గంటసేపు సంబరాలు జరుపుకున్నారు. ఇందులో మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, సీనియర్ నాయకులు పాక రమేష్, వీణవంక రమేష్, గొడిశాల రాజు, ఎలకంటి మల్లా చారి, శీలం అనిల్, గొడిశాల అర్జున్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల హక్కుల చట్టంపై డాక్టర్లకు అవేర్నేస్



**సికింద్రాబాద్ డిసెంబర్ 04 (ప్రజామంటలు):** ఆసుపత్రులకు ట్రీట్మెంట్ కోసం వచ్చే దివ్యాంగుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలను తీసుకొని, వారికి సాయమందించాలని ఆర్థోపెడిక్ డిపార్ట్ మెంట్ హెచ్ఓడీ ప్రొఫెసర్ బి.వాల్యా అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సోమవారం గాంధీ ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ విభాగం సెమినార్ హాల్ లో పీజీ డాక్టర్లకు అవేర్నేస్ నిర్వహించారు. శారీరక, మానసిక వైకల్యం కలిగిన వ్యక్తులకు కూడ ఐక్యరాజ్య సమితి మార్గదర్శక సూచనల మేరకు 2016 లో ప్రత్యేక చట్టం రూపొందించబడినదని అన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం - 2016 లో పేర్కొన్న పలు ఇంపార్టెంట్ అంశాలను ఆయన పీజీ వైద్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ అవేర్నేస్ శిభిరంలో ఆర్థోపెడిక్ విభాగం ప్రొఫెసర్లు డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ రవీందర్, పీజీ డాక్టర్లు పాల్గొన్నారు.

# మీ ఆడబిడ్డగా మీతో వెన్నంటి ఉంటా

## ప్రజల ఆశీర్వాదము మాకు నైతిక విజయం

## డాక్టర్ బోగ శ్రావణి



**జగిత్యాల డిసెంబర్ 04 (ప్రజామంటలు):** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల సందర్భంగా సోమవారం ప్రజలను ఉద్దేశించి డాక్టర్ బోగ శ్రావణి సమావేశం ఏర్పరిచి మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ.... మూడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా బిజెపి కుటుంబ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. జగిత్యాల ఎమ్మెల్యేగా గెలిచేందుకు ముందుగా సంజయ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా జీవన్‌రెడ్డికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూన్నాం. జగిత్యాల నియోజకవర్గ ప్రజలందరికీ నా నమస్కారాలు అదేవిధంగా ధన్యవాదాలు మీ అందరి తీర్పును మీ ఆడబిడ్డగా నేను శిరసార వహిస్తాను. ఒకరు గెలిచి ఓడారు మరొకరు ఓడి గెలిచారు కానీ నేను 42 వేల పైచిలుకు మంది నన్ను ఆశీర్వదించారు నా నుంచి ఏమి ఆశించకుండా స్వచ్ఛందంగా ఆడబిడ్డ కోసమని కదలి వచ్చారు. వారందరికీ కూడా పేరుపేరునా పాదాభివందనాలు తెలియజేస్తున్నాను. మీ అందరి కోసం కూడా నేను ఎప్పుడు నిలబడతాను మీ వైపుగా నా గొంతు ఎత్తుతాను ఈ ప్రశ్నించే గొంతుక ఎప్పుడు కూడా మూగబోదు ఎప్పుడు కూడా మీ అందరి కోసం ఆరాటపడుతూనే ఉంటాను నేను ఒంటరిగా పోరాటం చేశాను ఒంటరిగా నిలబడ్డాను. ఒకవైపు 40 సంవత్సరాలు రాజకీయ జీవితం ఉన్నటువంటి నాయకులు ఒకవైపు, మరొకవైపు గతంలో జగిత్యాల నియోజకవర్గం లో ఎంత మంది పెద్ద మనుషులందరూ వివిధ పదవుల్లో ఉన్నావారందరూ ఒకవైపు కదలివచ్చి పనిచేశారు మరియు వందల కోట్ల రూపాయలు మరియు మద్యం ఏరులై పారింది, కానీ ఆత్మగౌరవంతో నిజాయితీగా ఒక రూపాయి కూడా పంచకుండా ఒక్కదాన్ని నేను పని చేశాను. నా తరపున వేలమంది బిజెపి కార్యకర్తలు అందరు కూడా నాతోపాటు అడుగులో అడుగు వేశారు. వారందరికీ పేరుపేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రజలందరూ కూడా నా కోసం తరలివచ్చారు. వేల మంది నన్ను నమ్మారు. మూడు, నాలుగు వేలు లేనటువంటి బిజెపి పార్టీలో ఈరోజు 42,000 మంది బిజెపిని ఆదరించారు, ఆశీర్వదించారు. ఇన్ని ఓట్లు వచ్చాయంటే నైతికంగా మేము గెలిచినట్టే అని అనుకుంటున్నాం. ఏమి ఆశించకుండా బిజెపిని నమ్మి ఈ ఆడబిడ్డ భోగ శ్రావణిని ప్రజలందరూ కూడా నా తరపున వచ్చారు. తప్పకుండా వాళ్ల కోసం మేము పోరాడుతాం. వాళ్లకోసం మేము కొట్లాడుతాం, ఎప్పుడు కూడా వాళ్ళ కోసం నేను పనిచేయడానికి ఎప్పుడు కూడా సిద్ధంగా ఉంటాను. కాషాయ జెండాను వదిలేయ లేదు. కాషాయ దళం ప్రజలందరి కోసం కదులుతూనే ఉంటుంది. భరోసా ఇస్తూ ఉంటుంది. గెలిచిన పెద్దలను కోరుతున్నాను. మీరు ఒకటే ఆలోచిస్తున్నాను మీరు గెలిచారు అని అనుకుంటున్నారు కానీ, లక్షమంది ఏదైతే కాంగ్రెస్ కు, బిజెపికి ఓట్లు వేశారో ఆ లక్ష మంది మీ మీద నమ్మకం లేకుండా ఉన్నారు. మిమ్మల్ని నమ్మి కొంతమంది ఉన్నారు కావచ్చు, కానీ అందరిని కలుపుకొని పనిచేసేటువంటి బాధ్యత, గ్రామాల బాధ్యత, పట్టణాల బాధ్యత మీ మీద ఉంది. ప్రజలందరి సంక్షేమం చూసుకునే అవసరం ఉంది ఇప్పటికైనా పని బాధ్యతతో చేయండి.

## ఆ సంఘటనకు చింతిస్తున్నా : నాని



'హాయ్ నాన్న' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ, రష్మిక ఫొటోలను స్క్రీన్ పై ప్రదర్శించడం పెద్ద చర్చకే దారి తీసింది. జరిగిన పొరపాటుకు విజయ్ అభిమానులు, నెటిజన్లు ఈవెంట్ నిర్వాహకులతోపాటు చిత్రబృందాన్నీ తప్పుబట్టారు. తాజాగా ఈ ఇష్యూపై నాని స్పందించారు. ఈ నెల 8న హాయ్ నాన్న చిత్రం విడుదల నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొన్న నాని ఫొటో విషయంపై మాట్లాడారు. "మా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నటుడు విజయ్ దేవరకొండ, రష్మికకు సంబంధించిన ఫొటోలను స్క్రీన్ పై వేయడం నిజంగానే దురదృష్టకరం. ఆ ఫొటో చూసి మేము కూడా షాకయ్యాం. ఇలాంటి ఈవెంట్స్ కోసం ఎంతోమంది పని చేస్తుంటారు. విజయ్ దేవరకొండ, రష్మిక మేమంతా స్నేహితులమే. సినిమా ప్రమోషన్స్‌లో ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయని వాళ్లకూ తెలుసు. అలా జరగడం వల్ల ఎవరైనా ఇబ్బంది పడి ఉంటే నాతోపాటు 'హాయ్ నాన్న' టీమ్ నుంచి క్షమాపణలు చెబుతున్నాం" అని అన్నారు. ఇక ఈ చిత్రం ప్రమోషనకు హీరోయిన మృణాల్ ఠాకూర్ దూరంగా ఉంటున్నారనడంలో వాస్తవం లేదు. ఆమె స్వల్ప అనారోగ్యానికి గురయ్యారు. అందులో భాగంగా విశ్రాంతి తీసుకుంటూ ప్రమోషన్సతో కనిపించడం లేదు. ఇకపై జరిగే ప్రతి ఈవెంట్‌లోనూ ఆమె ఉంటుంది. ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్నా. నా సినిమాలపైనే ఎక్కువ ఫోకస్ పెట్టాలనుకుంటున్నా. డిఫరెంట్ క్యారెక్టర్స్‌తో సినిమా చేసి ప్రేక్షకుల్ని అలరించాలనుకుంటున్నా. సో.. వేరే హీరోల చిత్రాల్లో నటించే ఉద్దేశం ప్రస్తుతానికి లేదు. ఈ క్రమంలోనే పలు చిత్రాలు వదులుకున్నా.నాకు రీమేక్స్ నటించడం నాకు పెద్దగా నచ్చదు. ఇప్పటివరకూ రెండు రీమేక్ చిత్రాల్లో నటించా. ప్రస్తుతం ఉన్న రోజుల్లో భాషతో సంబంధం లేకుండా సినిమాలు చేయాలి. నేను ఓటీటీలోకి రావానుకుంటే 'గేమ్ ఆఫ్ థ్రోన్స్' వంటి ప్రాజెక్ట్‌తో రావాలనుకుంటున్నా. అలాగే, 'యానిమల్' లాంటి స్టోరీ నా వద్దకు వేస్త తప్పకుండా యాక్ట్ చేస్తా" అని నాని అన్నారు.

## కాలేజీ స్టూడెంట్స్‌కు బిర్యానీని వడ్డించిన నయనతార



కోలీవుడ్ హీరోయిన్ నయనతార తాజాగా నటించిన చిత్రం 'అన్నపూరణి'. నయన్ కెరీర్‌లో 75వ సినిమాగా వచ్చిన ఈ చిత్రాన్ని నీలేష్ కృష్ణ దర్శకత్వం వహించాడు. ఎస్. ఆర్.రవీంద్రన్ సమర్పణలో, నాస్ స్టూడియోస్ -ట్రైడెంట్ ఆర్ట్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. ఇక ఈ సినిమా డిసెంబర్ 01న ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. పాజిటివ్ టాక్‌తో ఈ మూవీ ప్రస్తుతం థియేటర్‌లలో స్క్రీనింగ్ అవుతుంది. అయితే ఈ సినిమా సాధించిన విజయం పట్ల చిత్రబృందం చెన్నైలోని ఓ మహిళా కళాశాలను సందర్శించింది. ఇందులో నయనతారతో పాటు తమిళ నటుడు జై కూడా వచ్చి సందడి చేశాడు. నయనతార, జై లు లంచ్ టైమ్‌లో స్టూడెంట్స్‌తో ముచ్చటించి.. వారికి బిర్యానీ వడ్డించారు. ఇక నయనతార, జై లను చూడగానే ఆ స్టూడెంట్స్ ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

## కాంగ్రెస్ పాలనపై హీరోయిన్ మాధవీలత సంచలన కామెంట్

### ఇక తెలంగాణలో రావణ రాజ్యమే అంటూ పోస్టు



తెలంగాణ అసెంబ్లీ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ గెలుపొందడంపై హీరోయిన్ మాధవీలత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ పార్టీలో ఉన్నా ఆమె కాంగ్రెస్ పార్టీ గెలుపుపై ఇన్స్టాగ్రామ్ వేదికగా పోస్ట్ చేశారు. ఇక తెలంగాణలో నడిచేది రావణ రాజ్యమే అని కామెంట్ చేశారు. ఈ మేరకు ఆమె చేసిన పోస్ట్‌లో ఏముందంటే.. "ఐదేళ్ల తర్వాత తెలంగాణలో తినడానికి తిండి ఉండదు, ఉద్యోగాలు రావు, మహిళలకు భద్రత కరువవుతుంది. హిందూ పండుగలు జరగవు, స్వేచ్ఛ అనేది కనిపించదు. తెలంగాణ కాంగ్రెస్ లవర్స్ అందరికీ నా శుభాకాంక్షలు. ఇకపై రావణ సామ్రాజ్యమే. ఎంజాయ్ చేయండి" అని ఇన్స్టా పోస్ట్‌లో పేర్కొంది. అంతే కాదు.. కాంగ్రెస్‌తో పోలిస్తే. బీఆర్ఎస్‌కు 99 మార్కులు ఇస్తాను' అని కామెంట్ చేసింది. ప్రస్తుతం ఆమె చేసిన పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. నెటిజన్లు మాత్రం మాధవీలతను కామెంట్లతో ఓ ఆట ఆడుకుంటున్నారు. "అది ప్రజలు ఇచ్చిన తీర్పు. దానిని అందరూ గౌరవించాలి. ఓసారి నువ్వు పార్టీ నుంచి బయటకొచ్చి చూడు. లోకం ఎలా ఉందో తెలుస్తుంది' అని ఓ నెటిజెన్ కామెంట్ చేశారు. మణిపూర్‌లో ఓ మహిళను నగ్నంగా రోడ్డు మీద నడిపించిన సమయంలో రూలింగ్‌లో ఉన్న నీ పార్టీ ఏం చేసింది? అని ప్రశ్నించాడు మరో నెటిజన్. విమెన్ సేఫ్టీ గురించి మీరు మాట్లాడొద్దు అంటూ హెచ్చరించాడు. "నచ్చావులే' చిత్రంతో హీరోయిన్ గా కరీర్ ప్రారంభించింది మాధవీలతా. ఆడపాదడపా అవకాశాలు అందుకున్నా.. చెప్పుకోదగ్గ విజయాలేవీ వరించలేదు. ఇక సినిమాలకు స్వస్తి చెప్పి బీజేపీ పార్టీలో చేరింది. 2019లో గుంటూరు వెస్ట్‌లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయింది.

# ప్రభాస్ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్



## సలార్ నుంచి సెకండ్ ట్రైలర్

పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎక్సయిటింగ్‌గా ఎదురుచూస్తున్న తెలుగు సినిమాల్లో సలార్ ఒకటి. కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్, ప్రభాస్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఇప్పటికే విడుదల చేసిన సలార్ ట్రైలర్ యూట్యూబ్‌లో రికార్డులు బద్దలు కొడుతుంది. ఇప్పటివరకు ఈ సినిమా ట్రైలర్ అన్ని భాషల్లో కలిపి 150 మిలియన్ల (15కోట్లు)కు పైగా వ్యూస్ దాటాయి. ఈ ట్రైలర్‌కి ప్రశంసలతోపాటు విమర్శలు కూడా ఎదురవ్వడం చర్చనీయాశంగా మారింది. ఈ ట్రైలర్‌ని చూసిన కొందరు క్రిటిక్స్.. సినేరియా మొత్తం 'కేజీఎఫ్' తరహాలోనే ఉందని, కథ కూడా దాదాపు అలాగే ఉందని, దీన్ని 'కేజీఎఫ్ 3' అనుకోవచ్చని విమర్శలు గుప్పించారు. అయితే ఈ సినిమా ట్రైలర్‌పై విమర్శలు వస్తున్న నేపథ్యంలో మేకర్స్ సలార్ నుంచి రెండో ట్రైలర్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది.

ఈ ట్రైలర్‌ను సినిమా విడుదలకు 5 రోజుల ముందు చిత్రబృందం విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇక ఈ ట్రైలర్ ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా.. ప్రభాస్ రోల్‌ని హైలెట్ చేస్తుందని తెలుస్తుంది. కాగా.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ నెల 21న 'సలార్' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న విషయం తెలిసిందే.

## నా ఇంటికి వచ్చినట్లు ఉంది : జాన్వీకపూర్



శ్రీదేవి నట వారసురాలిగా చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టింది.. జాన్వీ కపూర్. ధడక్' సినిమాతో బాలీవుడ్ తెరకు పరిచయమైన అతిలోక సుందరి కూతురు 'దేవర' సినిమాతో టాలీవుడ్‌కి పరిచయమవుతోంది. ఎన్టీఆర్ కథానాయకుడిగా నటిస్తున్న మాస్ యాక్షన్‌లో ఆమె కథానాయికగా నటిస్తోంది. కొరటాల శివ దర్శకుడు. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. జాన్వీ ఇందులో తంగమ్ అనే పాత్రలో కనిపించనుంది. తాజాగా సెట్‌లో ఈ సినిమా అనుభవాల్ని పంచుకుంది. "దేవర' కోసం సెట్లోకి అడుగు పెట్టిన ప్రతిసారీ నేను నా ఇంటికి వస్తున్నట్లు అనిపిస్తుంది. సెట్లోని ప్రతి ఒక్కరూ నా సొంత మనుషుల అనిపిస్తారు. అంతే ప్రేమతో చూస్తారు. ఇది అమ్మతో నాకున్న తీవ్రమైన భావోద్వేగ అనుబంధం వల్ల జరుగుతుందనిపిస్తుంది. దేవర అవకాశంతో దక్షిణాదిన సినిమా చేయడం ద్వారా అమ్మతో అటాచ్ అయినట్లు అనిపిస్తోంది. ఇదొక ఆధ్యాత్మిక అనుభూతి' అని జాన్వీ చెప్పుకొచ్చింది. తెలుగులో ఆమె నటిస్తున్న తొలి చిత్రమిది. దర్శకుడు రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. తొలి భాగం 'దేవర పార్ట్-1గా వచ్చే ఏడాది ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి అనిరుద్ధ్ సంగీతం అందిస్తుండగా, రత్నవేలు ఛాయగ్రాహకుడిగా పని చేస్తున్నారు.

## ఆయనతో నటించడం అద్భుతం : త్రిప్తి డిమ్రి



రణ్‌బీర్ కపూర్, రష్మిక మందన్నా జంటగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'యానిమల్'. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో త్రిప్తి డిమ్రి.. జోయా అనే పాత్ర పోషించారు. ఆమె కనిపించింది కొద్ది సమయమే అయినప్పటికీ ఆమె నటనకు ప్రేక్షకులకు ఫిదా అయ్యారు. రణ్‌బీర్ - త్రిప్తి మధ్య సన్నివేశాలు నెట్టింట విపరీతంగా వైరల్ అవుతున్నాయి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. త్రిప్తి మాట్లాడుతూ "రణ్‌బీర్ కపూర్‌తో వర్క్ చేయడం అద్భుతంగా ఉంది. ఆయన గొప్ప నటుడు మాత్రమే కాదు.. మంచి మనసు ఉన్న వ్యక్తి. యానిమల్'లో మా కెమిస్ట్రీకి ప్రేక్షకుల నుంచి చక్కని స్పందన వస్తోంది. భవిష్యత్తులో మేము మరోసారి కలిసి పనిచేసే అవకాశం వస్తుందని ఆశిస్తున్నా" అని త్రిప్తి డిమ్రి అన్నారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం నిడివి ఎక్కువ, వయలెన్స్ ఎక్కువ అనే కారణాలతో కాస్త నెగటివ్ టాక్ తెచ్చుకున్నప్పటికీ బాక్సాఫీస్ దగ్గర మాత్రం కలెక్షన్ల వర్షం కురిపించింది. మూడు రోజుల్లో సుమారుగా రూ.226 కోట్లు వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.




## రూ. 20 కోట్లైనా తగ్గేదేలే..

ఐపీఎల్ ప్రతి కొత్త సీజన్‌లో, టోర్నమెంట్‌లో అత్యంత ఖరీదైన అమ్మకానికి రికార్డు సృష్టించే ఆటగాడిపై ఎన్నో ఆశలు వినిపిస్తుంటాయి. గత సీజన (ఐపీఎల్ 2023) కోసం నిర్వహించిన వేలంలో, ఇంగ్లండ్ ఆల్ రౌండర్ సామ్ కుర్రాన్ టోర్నీ చరిత్రలో అత్యధికంగా అమ్ముడైన ఆటగాడిగా నిలిచిన సంగతి తెలిసిందే. అతన్ని పంజాబ్ కింగ్స్ రూ. 18.50 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే ఈసారి ఆస్ట్రేలియన్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ 20 కోట్ల రూపాయలకు కొనుగోలు చేయగల ఇంగ్లీష్ ఆల్ రౌండర్ రికార్డును బద్దలు కొట్టగలడని అంతా భావిస్తున్నారు. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో టీమిండియాపై సెంచరీ చేసి కోట్లాది మంది భారతీయుల హృదయాలకు బాధ కలిగించిన ట్రావిస్ హెడ్ అద్భుత ఫాంలో ఉన్నాడు. వరల్డ్ కప్‌లోని కీలక మ్యాచ్‌లలో ఆస్ట్రేలియా తరపున హెడ్ అద్భుత ప్రదర్శన చేశాడు. ఫైనల్‌లో భారత్‌పై 137 పరుగుల ఇన్నింగ్స్‌కు ముందు, దక్షిణాఫ్రికాతో జరిగిన సెమీ-ఫైనల్‌లో హెడ్ 62 పరుగులు చేశాడు. ఆ తర్వాత భారత్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో కూడా హెడ్ తన తుఫాన్ శైలిని ప్రదర్శించాడు. హెడ్ అద్భుతమైన ఫామ్ చూస్తుంటే టీంలు అతడిపై రూ.20 కోట్ల వరకు వెచ్చించవచ్చని తెలుస్తోంది. వేలంలో గుజరాత్ టైటాన్స్ అత్యధికంగా రూ.38.15 కోట్ల పర్స్ విలువను కలిగి ఉంది. ఇది కాకుండా హైదరాబాద్ పర్స్ విలువ రూ.34 కోట్లు, కేకేఆర్ రూ.32.7 కోట్లు, ఢిల్లీ క్యాపిటల్స్ రూ.28.95 కోట్లు, పంజాబ్ రూ.29.1 కోట్లు, రాయల్ ఛాలెంజర్స్ రూ.23.25 కోట్లు ఉన్నాయి. ఈ బృందాలు ట్రావిస్ హెడ్‌ని రూ. 20 కోట్లకు కొనుగోలు చేయవచ్చని తెలుస్తోంది. మిగిలిన జట్ల పర్స్ విలువ రూ.20 కోట్ల లోపే. ఇటువంటి పరిస్థితిలో, ఏ జట్టు ఏ ధరకు హెడ్‌ని దక్కించుకుంటుందో అనేది ఆసక్తికరంగా ఉంటుంది. ట్రావిస్ హెడ్ ఆస్ట్రేలియా తరపున మూడు ఫార్మాట్‌లు ఆడే ఆటగాడిగా పేరుగాంచాడు. ఇప్పటి వరకు 42 టెస్టులు, 64 వన్డేలు, 23 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు. టెస్టుల్లో 2904 పరుగులు, వన్డేల్లో 2393 పరుగులు చేశాడు. ఇది కాకుండా, కోణం నుంచి చూస్తే, హెడ్ 20 అంతర్జాతీయ రికార్డు కూడా బాగుంది.

## టీ20 సిరీస్‌కు దక్షిణాఫ్రికా జట్టు ప్రకటన



భారత జట్టు డిసెంబర్ 10 నుంచి దక్షిణాఫ్రికా పర్యటనలో మూడు ఫార్మాట్ల సిరీస్‌ను ఆడనుంది. దక్షిణాఫ్రికా టూర్‌లో జరిగే టీ20 సిరీస్‌కు జట్టును ప్రకటించింది. ఆ జట్టు కమాండ్‌ను ఐడెన్ మార్క్‌రామ్‌కు అప్పగించారు. టీ20 సిరీస్‌తో భారత్ దక్షిణాఫ్రికా టూర్ ప్రారంభం కానుంది. టీ20 సిరీస్‌లో తొలి మ్యాచ్ డిసెంబర్ 10న డర్బన్‌లో జరగనుంది. ఐడెన్ మార్క్రామ్ (కెప్టెన్), బార్ట్‌మన్, బ్రెట్జ్కే, ఆన్ బెర్గర్, కోయెట్జీ, డోనోవన్, హెండ్రిక్స్, జాన్సెన్, క్లాసెన్, మహరాజ్, మిల్లర్, ఎన్‌గిడి, ఫెహ్లుక్వాయో, షమ్సీ, స్టబ్స్, లిజాద్ విలియమ్స్. భారత్-దక్షిణాఫ్రికా టీ20 సిరీస్: తొలి టీ20 డిసెంబర్ 10న డర్బన్‌లోని కింగ్స్‌మీడ్‌లో జరగనుంది. డిసెంబర్ 12న రెండవ 20 - సెయింట్ జార్జ్ పార్క్, గ్కెబెర్హాలో జరగనుండగా, చివరి టీ20 డిసెంబర్ 14న జోహన్నెస్‌బర్గ్‌లోని న్యూ వాండరర్స్ స్టేడియంలో జరగనుంది. మూడు టీ20లు రాత్రి 9:30 గంటలకు ప్రారంభమవుతాయి.

భారత టీ20 జట్టు: యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, దీపక్ చాహర్.

ఇక టెస్ట్ సిరీస్ విషయానికి వస్తే.. దక్షిణాఫ్రికా 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. టెంబా బావుమా టెస్టు సిరీస్‌లో జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. డీన్ ఎల్గర్ కూడా జట్టులోకి వచ్చాడు. దీంతో పాటు పలువురు యువ ఆటగాళ్లకు అవకాశాలు లభించాయి. వీరిలో డి జోర్జి, కీగన్ పీటర్సన్, కైల్ వరెన్ని (వికెట్ కీపర్), ట్రస్టన్ స్టబ్స్, డేవిడ్ బెడింగ్‌హామ్ వంటి ఆటగాళ్లు ఉన్నారు.

భారత్‌తో టెస్ట్ సిరీస్ కోసం దక్షిణాఫ్రికా జట్టు - టెంబా బావుమా (కెప్టెన్), డీన్ ఎల్గర్, ఐడెన్ మార్క్‌రామ్, డి జోర్జి, కీగన్ పీటర్సన్, కైల్ వార్నీ (వికెట్ కీపర్), ట్రస్టన్ స్టబ్స్, డేవిడ్ బెడింగ్‌హామ్, వియామ్ ముల్డర్, మార్కో జాన్సెన్, నాంద్రే బెర్గర్. , గెరాల్డ్ కోయెట్జీ, కగిసో రబడా, లుంగి ఎన్గిడి మరియు కేశవ్ మహారాజ్.

prajamantalau daily pages (05-12)_times of varha main (13-2).qxd 12/5/2023 7:12 AM Page 7






## భారీ నో బాల్‌ను సంధించాడు

క్రికెట్‌లో ఏ బౌలర్ అయినా 'నో బాల్' వేస్తుంటాడు. క్రీజ్ వద్ద ఉండే ఫ్రంట్ లైన్‌ను బౌలర్ పాదం సగం కంటే ఎక్కువ ధాటితే.. అంపైర్ నో బాల్ ఇచ్చేస్తాడు. చాలా మంది బౌలింగ్ వేసేప్పుడు నియంత్రణ కోల్పోయి.. క్రీజ్ ఆవల అడుగు వేస్తుంటారు. అయితే బౌలర్ ఫుట్‌కు, క్రీజుకు మధ్య దూరం చాలా తక్కువగా ఉంటుంది. తాజాగా భారత మాజీ ఫాస్ట్ బౌలర్ అభిమన్యు మిథున్ మాత్రం భారీ నో బాల్ వేశాడు. ఇందుకు సంబందించిన ఫొటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అబుదాబి టీ10 లీగ్‌లో భాగంగా శనివారం చెన్నై బ్రేవ్స్, నార్తర్న్ వారియర్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో వారియర్స్ బౌలర్ అభిమన్యు మిథున్.. భారీ నో బాల్‌ను సంధించాడు. చెన్నై బ్రేవ్స్ ఇన్నింగ్స్ 5 ఓవర్‌లో మూడో బంతిని వేసే క్రమంలో మిథున్ ఓవర్ స్టేప్ చేశాడు. దీంతో ఫీల్డ్ అంపైర్ నో బాల్‌గా ప్రకటించాడు. రిప్లేలో అభిమన్యు ఫుట్‌కు, క్రీజుకు మధ్య దూరం చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. క్రీజు నుంచి 2 గజాల దూరంలో అభిమన్యు తన ఫుట్‌ను ల్యాండ్ చేశాడు. ఇది చూసిన నెటిజన్లు క్రికెట్ చరిత్రలో ఇదే భారీ నో బాల్ అని కామెంట్లు చేస్తున్నారు. గతంలో పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ అమీర్ భారీ నో బాల్ వేసాడు. ఇంగ్లాండ్ జట్టుపై 2010లో జరిగిన లార్డ్స్ టెస్టులో స్పాట్ ఫిక్సింగ్ చేసి భారీ నో బాల్ వేసాడు. ప్రస్తుతం అభిమన్యు మిథున్ వేసిన నో బాల్ దీనికి గుర్తు చేస్తుంది. అభిమన్యు ఏమైనా ఫిక్సింగ్ చేశాడా? అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ మ్యాచ్లో నార్తర్న్ వారియర్స్ ఓడిపోయింది. 107 పరుగుల ఛేదనలో సికందర్ రజా 10 బంతుల్లో 27 పరుగులు చేసి చెన్నైను గెలిపించాడు.

## వివ్ రిచర్డ్స్, విరాట్ కోహ్లీ రికార్డులను సమం చేసిన షాయ్ హెూప్



ఆంటిగ్వా వేదికగా వెస్టిండీస్, ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగిన తొలి వన్డేలో వెస్టిండీస్ 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌పై విజయం సాధించింది. వెస్టిండీస్ తరుపున కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన షాయ్ హెూప్ సెంచరీ చేయడమే కాకుండా ఎన్నో రికార్డులు సృష్టించాడు. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి వన్డేలో విజయ సెంచరీ సాధించిన షాయ్ హెూప్ 83 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 109 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్‌తో వన్డే కెరీర్‌లో 5000 పరుగుల మార్కును కూడా దాటేశాడు. దీంతోపాటు వన్డేల్లో అత్యంత వేగంగా 5000 పరుగులు చేసిన వివ్ రిచర్డ్స్, విరాట్ కోహ్లీల జాబితాలో షాయ్ హెూప్ కూడా చేరాడు. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్‌లతో పాటు, హెూప్ వన్డేల్లో అత్యంత వేగంగా 5000 పరుగులు చేసిన మూడో బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉన్న పాకిస్థాన్ జట్టు మాజీ కెప్టెన్ బాబర్ అజామ్ 97 ఇన్నింగ్స్‌ల్లో 5000 పరుగులు పూర్తి చేశాడు. రెండో స్థానంలో ఉన్న హాషీమ్ ఆమ్లా 101 ఇన్నింగ్స్‌ల్లో 5 వేల పరుగుల మార్కును దాటాడు. మూడో స్థానంలో ఉన్న వివ్ రిచర్డ్స్, విరాట్ కోహ్లీలు 114 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత సాధించారు. ఇప్పుడు ఈ జాబితాలో చేరిన షాయ్ హెూప్ కూడా 114 ఇన్నింగ్స్‌ల్లో 5 వేల పరుగులు పూర్తి చేశాడు. దీంతో పాటు ఈ మ్యాచ్‌లో 16వ వన్డే సెంచరీ పూర్తి చేసిన హెూప్.. వన్డేల్లో 16 సెంచరీలు బాదిన 5వ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. భారత ఆటగాడు విరాట్ కోహ్లీ కేవలం 100 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఘనత సాధించాడు. ఈ జాబితాలో తొలి రెండు స్థానాల్లో ఉన్న బాబర్ అజామ్, హాషీమ్ ఆమ్లా వరుసగా 84, 94 వన్డేల్లో 16 వన్డే సెంచరీలు సాధించారు. వీరిద్దరి తర్వాత విరాట్ కోహ్లీ నిలిచాడు.

### ఇరు జట్లు:

వెస్టిండీస్ (ప్లేయింగ్ ): బ్రాండన్ కింగ్, అలిక్ అథానాజ్, కీసీ కార్టీ, షాయ్ హెూప్(కెప్టెన్/కీపర్), షిమ్రాన్ హెట్మెయర్, షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్, రొమారియో షెపర్డ్, యానిక్ కరియా, అల్జారీ జోసెఫ్, గుడాకేష్ మోటీ, ఒషానే థామస్.

ఇంగ్లండ్ (ప్లేయింగ్ ): ఫిలిప్ సాల్ట్, విల్ జాక్స్, జాక్ క్రాలే, బెన్ డకెట్, హ్యారీ బ్రూక్, జోస్ బట్లర్(కెప్టెన్/కీపర్), లియామ్ లివింగ్‌స్టోన్, సామ్ కర్రాన్, బ్రైడన్ కార్సే, రెహాన్ అహ్మద్, గుస్ అట్కిన్సన్.

## రికార్డు సృష్టించిన రుతురాజ్ గైక్వాడ్!

సొంత గడ్డపై ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌ను భారత్ 4-1తో గెలుచుకుంది. ఆదివారం జరిగిన చివరి టీ20లో టీమిండియా ఆరు పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 160 పరుగులు చేసింది. శ్రేయస్ అయ్యర్ (53బీ 37 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్. లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా 20 ఓవర్లలో 8 వికెట్లకు 154 పరుగులు చేసింది. మెక్ దర్మాట్ (54బీ 5 సిక్సర్లు) అర్ధ శతకం బాదాడు. ఈ టీ20 సిరీస్‌లో టీమిండియా యువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ అదరగొట్టాడు. బెంగళూరు వేదికగా జరిగిన ఐదవ టీ20 మ్యాచ్‌లో రుతురాజ్ 10 పరుగులకే ఔటైనా.. మొదటి నాలుగు మ్యాచ్‌ల్లో అద్భుత ప్రదర్శన చేశాడు. ఈ సిరీస్‌లో 55.75 సగటుతో 223 పరుగులు చేశాడు. దాంతో ఆస్ట్రేలియాపై ఓ టీ20 ద్వైపాక్షిక సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పాడు. అంతకుముందు 2021లో న్యూజిలాండ్ మాజీ ఓపెనర్ మార్టిన్ గప్టిల్ 5 మ్యాచ్‌ల్లో 218 పరుగులు చేశాడు. మొతంగా కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లీ తర్వాత ఒకే సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన మూడో భారత ఆటగాడిగా రుతురాజ్ నిలిచాడు.



# నా వల్లే భారత జట్టు ఓడిపోతుందని భయపడ్డా



ఆస్ట్రేలియాతో జరిగిన 5 టీ20ల సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంది. పొట్టి సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగిన ఐదవ టీ20 మ్యాచ్‌లో భారత్ 6 పరుగుల తేడాతో గెలుపొందింది. చివరి ఓవర్‌లో ఆసీస్ విజయానికి 10 పరుగులు అవసరమవ్వగా.. యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ అద్భుతంగా బౌలింగ్ చేసి భారత్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. మాథ్యూ వేడ్‌ను ఔట్ చేయడంతో పాటు కేవలం 4 పరుగులు మాత్రమే ఇచ్చిన అర్ష్‌దీప్.. తన వల్లే టీమిండియా ఓడిపోతుందని భయపడ్డాడట. ఈ విషయాన్ని మ్యాచ్ అనంతరం అతడే స్వయంగా తెలిపాడు. ఐదవ టీ20 మ్యాచ్‌లో తొలి మూడు ఓవర్లలో భారీగా పరుగులివ్వడంతో.. భారత జట్టు ఓటమికి తాను కారణం అవుతానని ఆందోళనకు గురయ్యానని అర్ష్‌దీప్ సింగ్ చెప్పాడు. అయితే చివరి ఓవర్ రూపంలో తనకు మరో అవకాశం దక్కిందని, భారత విజయంలో కీలక పాత్ర పోషించినందుకు సంతోషంగా ఉందన్నాడు. 'ఈ మ్యాచ్‌లో మొదటి మూడు ఓవర్లు ధారళంగా పరుగులివ్వడంతో నా వల్లే జట్టు ఓడిపోతుందని ఆందోళనకు గురయ్యా. కానీ ఆ దేవుడు చివరి ఓవర్ రూపంలో నాకు ఇంకో అవకాశం ఇచ్చాడు. ఆ దేవుడికి కృతజ్ఞతలు. నాపై నమ్మకం ఉంచిన కెప్టెన్ సూర్యకుమార్, సపోర్ట్ స్టాఫ్‌కు ధన్యవాదాలు' అని అర్ష్‌దీప్ తెలిపాడు. 'చివరి బౌలింగ్ చేస్తున్నప్పుడు నా మదిలో ఎలాంటి ప్రతికూల ఆలోచనలు లేవు. సూర్య భాయ్ నా వద్దకు వచ్చి ఒక్కటే చెప్పాడు. ఏమి జరిగినా నిర్భయంగా బౌలింగ్ చేయమన్నాడు. ఈ విజయం క్రెడిట్ మా బ్యాటర్లదే. బ్యాటింగ్‌కు కఠినంగా ఉన్న పిచ్‌పై పోరాడే లక్ష్యాన్ని అందించారు. ఈ సిరీస్‌లో నా వ్యక్తిగత ప్రదర్శన బాగా లేదు. నా బౌలింగ్ తీరును సమీక్షించుకుని భవిష్యత్తులో మెరుగ్గా బౌలింగ్ చేయాల్సిన అవసరం ఉంది. ఈ సిరీస్ నాకు ఓ గుణపాఠం. తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకుంటా' అని అర్ష్‌దీప్ సింగ్ పేర్కొన్నాడు. ఈ మ్యాచ్‌లో 4 ఓవర్లు బౌలింగ్ చేసిన అర్ష్‌దీప్.. 2 వికెట్లు తీసి 40 పరుగులిచ్చాడు. తొలి మూడు ఓవర్లలోనే ఏకంగా 36 పరుగులు ఇచ్చాడు.

# టీమిండియా నెక్ట్స్ టార్గెట్ సౌతాఫ్రికా



భారత్, ఆస్ట్రేలియా మధ్య టీ20 సిరీస్ ముగిసింది. 4-1 తేడాతో సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకుంది. ఇప్పుడు భారత్ తదుపరి లక్ష్యం దక్షిణాఫ్రికా. మూడు టీ20ల సిరీస్, మూడు వన్డేలు, రెండు టెస్టుల సిరీస్‌లో పాల్గొనేందుకు భారత క్రికెట్ జట్టు దక్షిణాఫ్రికాకు వెళ్లనుంది. భారత్-దక్షిణాఫ్రికా సిరీస్ డిసెంబర్ 10న దర్బన్‌లో ప్రారంభం కాగా, ఫైనల్ జనవరి 3 నుంచి 7, 2024 వరకు కేప్ టౌన్‌లో జరగనుంది. ముఖ్యంగా రెండేళ్ల తర్వాత టీమిండియా దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లనుంది. ఈ ముక్కోణపు సిరీస్ కోసం బీసీసీఐ ఇప్పటికే భారత జట్టును ప్రకటించింది. మూడు విభిన్న ఫార్మాట్లకు ముగ్గురు వేర్వేరు కెప్టెన్లను ఎంచుకున్నారు. టీ20కి సూర్యకుమార్, వన్డేలకు కేఎల్ రాహుల్, టెస్టుకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా ఉన్నారు. అయితే భారత్-దక్షిణాఫ్రికా సిరీస్ ఎప్పుడు మొదలవుతుంది?, ఎప్పుడు?, లైవ్ టెలికాస్ట్ ఎక్కడ? పూర్తి సమాచారం కోసం ఇప్పుడు తెలుసుకుందాం.. భారత్-దక్షిణాఫ్రికా టీ20 సిరీస్: తొలి టీ20 డిసెంబర్ 10న దర్బన్‌లోని కింగ్స్‌మీడ్‌లో జరగనుంది. డిసెంబర్ 12న రెండవ %ఠ20× --% సెయింట్ జార్జ్ పార్క్, గ్కెబెర్హాలో జరగనుండగా, చివరి టీ20 డిసెంబర్ 14న జోహన్నెస్‌బర్గ్‌లోని న్యూ వాండరర్స్ స్టేడియంలో జరగనుంది. మూడు టీ20లు రాత్రి 9:30 గంటలకు ప్రారంభమవుతాయి. %ాణ×% సిరీస్: డిసెంబర్ 17: మొదటి %ాణ×% - న్యూ వాండరర్స్ స్టేడియం, జోహన్నెస్‌బర్గ్‌లో జరుగుతుంది. డిసెంబర్ 19న 2వ వన్డే %--% సెయింట్ జార్జ్ పార్క్, గ్కెబెర్హా, డిసెంబర్ 21న 3వ వన్డే %--% బోలాండ్ పార్క్, పార్ల్. కాగా, తొలి వన్డే 1:30 గంటలకు ప్రారంభమవుతుంది. తదుపరి రెండు మ్యాచ్‌లు సాయంత్రం 4:30 గంటలకు ప్రారంభమవుతాయి. టెస్ట్ సిరీస్: మొదటి టెస్ట్ మ్యాచ్ డిసెంబర్ 26-30 వరకు సెంచూరియన్‌లోని సూపర్‌స్పోర్ట్ పార్క్‌లో జరుగుతుంది. జనవరి 3-7: రెండో టెస్టు కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్‌లో జరగనుంది. 17వ తేదీన బాక్సింగ్ డే టెస్ట్ మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఇక న్యూ ఇయర్ టెస్ట్ కేప్ టౌన్‌లో మధ్యాహ్నం 2:00 గంటలకు మొదలుకానుంది. ఇండియా వర్సెస్ సౌత్ ఆఫ్రికా మ్యాచ్‌లు భారతదేశంలోని స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. డిస్నీ హాట్‌స్టార్ మ్యాచ్‌లను ఆన్‌లైన్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది.

భారత టీ20 జట్టు: యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, దీపక్ చాహర్.

భారత వన్డే జట్టు: రుతురాజ్ గైక్వాడ్, సాయి సుదర్శన్, తిలక్ వర్మ, రజత్ పాటిదార్, రింకూ సింగ్, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (కెప్టెన్-వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్ ముఖేష్ కుమార్, అవేష్ ఖాన్, అర్ష్దీప్ సింగ్, దీపక్ చాహర్.

భారత టెస్టు జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభమన్ గిల్, యస్సవి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్ , ముఖేష్ కుమార్, మహ్మద్ షమీ (ఫిట్‌నెస్ ఆధారంగా), జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), ప్రసిద్ధ్ కృష్ణ.

## ఇండోనేషియాలో అగ్నిపర్వతం విస్ఫోటనం..

# 11 మంది మృత్యువాత

**హైదరాబాద్:** ఇండోనేషియాలోని సుమత్రా దీవిలో మౌంట్ మరాపి అగ్నిపర్వతం బద్దలైంది. ఈ ఘటనలో 11 మంది ట్రెక్కర్లు (పర్వతారోహకులు) మృతి చెందారు. మౌంట్ మరాపి వాల్కనో ఆదివారం నాడు నిప్పులు కక్కింది. సహాయక చర్యలు చేపట్టిన అధికారులకు 11 మంది పర్వతారోహకులు విగత జీవుల్లా కనిపించారు. మొత్తం 26 మందితో కూడిన పర్వతారోహకుల బృందంలో చాలా మంది గల్లంతయ్యారు. అయితే, అధికారులు ఈ బృందంలో ముగ్గురిని కాపాడగలిగారు. మౌంట్ మరాపి ఎలాంటి ముందస్తు సంకేతాలు లేకుండా బద్దలవడంతో ప్రాణనష్టం జరిగినట్టు భావిస్తున్నారు. కాగా, ఈ అగ్నిపర్వతం విస్ఫోటనం చెందడంతో ఆకాశంలోకి 3 కిలోమీటర్ల ఎత్తున బూడిద ఆవరించింది. అగ్నిపర్వత శకలాలు సమీప గ్రామాలపై పడ్డాయి. పసిఫిక్ 'రింగ్ ఆఫ్ ఫైర్' జోన్‌లో ఉన్న ఇండోనేషియాలో అత్యధికంగా 130 క్రియాశీలక అగ్నిపర్వతాలు ఉన్నాయి. వీటిలో మౌంట్ మరాపి రెండో అత్యంత ప్రమాదకర అగ్నిపర్వతంగా భావిస్తారు. ఈ అగ్నిపర్వతం నుంచి 3 కిలోమీటర్ల దూరాన్ని నిషిద్ధ ప్రాంతంగా ప్రకటించారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com